


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 15 జూలై 2025 13 పేజీలు




# వానల కోసం రైతుల ఎదురుచూపులు

## - దంచి కొడుతున్న ఎండలు
## - ఆగమవుతున్న రైతులు



సూర్య, వీణవంక

జూన్ నెల గడిచి జూలైలోకి అడుగుపెట్టిన చినుకు పడితే బంగారంలా మారింది. రైతులు వాన కాలం వ్యవసాయ పనులకు సమాయత్తం అయినప్పటికి వాన చినుకు పడక రైతులు దిగాలుపడుతున్నారు. దీని వల్ల ఈసారి వానకాలం పంటలు నెల రోజులు వెనుకబడి పోయే దుస్థితి నెలకొంది. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కూడా గతంలో సాధారణ వర్షపాతం కంటే ఈసారి 75 శాతం వర్షపాతం వెనుకబడిపోయింది. దీని వల్ల రైతులు ఒక నెల రోజులు వానలు లేక వెనుకబడి పోగా, మరో వైపు ఎండాకాలం తలపించేలా ఎండలు దంచి కొడుతూ ఉక్కపోతతో ప్రజలు ఆవస్థలు పడుతున్నారు. 2లో

# కాంగ్రెస్ పార్టీతోనే బీసీల అభివృద్ధి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల సిరిసిల్లలో కృతజ్ఞతా ర్యాలీ
- పాల్గొన్న కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

2లో

సూర్య రాజన్న సిరిసిల్ల



# మండలంలో చిరుత సంచారం

- భయాందోళనలో రైతులు
- రైతులు ఒంటరిగా పొలాలకు వెళ్లొద్దు
- ఎఫ్ఆర్ఓ శ్రీహరి ప్రసాద్

సూర్య, ఎల్లారెడ్డిపేట

2లో



## షాపింగ్ మాల్..
# వసతులు నిల్..!

- డిస్కౌంట్ సేల్ కు ఆకర్షితులవుతున్న కస్టమర్లు
- క్రిక్కిరిసిపోతున్న షాపింగ్ మాల్
- కస్టమర్లకు వసతులు కల్పించని యాజమాన్యం
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు

సూర్య జగిత్యాల ప్రతినిధి

2లో



# వానల కోసం రైతుల ఎదురుచూపులు

**సూర్య, వీణవంక**

గతేడు వర్షాకాలంలో వర్షాలు సమృద్ధికి మించి అత్యధిక వర్షపాతం నమోదయి అక్టోబర్ వరకు వానలు కురిసి నేల తల్లి మురిసిపోయింది. పైగా వద్దన్నా కురిసిన ఏకదాటి వర్షాల వల్ల కూడా అనేక రోగాలు సోకి పంటలు నష్టపోగా, అత్యధిక వర్షపాతం వల్ల నీటిలో మునిగి పంటలకు తీవ్ర నష్టానికి గురయ్యారు. గత యాసంగి లో కూడా ఆలస్యంగా వేసిన పంటలతో పాటు అకాల వర్షాల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. మిగిలిన పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల్లోకి తరలిస్తే ఆకాల వర్షాలు రైతన్నను వెంటాడాయి. ఈ వాన కాలంలో కూడా సకాలంలో వర్షాలు పడకపోవడం వల్ల రైతాంగం మళ్లీ వానల కోసం ఎదురుచూపులు మొదలయ్యాయి. ఇప్పటికే రైతులు తమ పంట పొలాలను దుక్కు దున్నినప్పటికి, మూడు రోజులు మురిపించిన వానలు మళ్ళీ జాడ లేకుండా పోవడంతో ఎండలు ముదిరిపోయి వరి నారు కాస్త నాటుటకు ఆలస్యం అయ్యే పరిస్థితిలో నెలకొన్నాయి. ప్రభుత్వం ఒకవైపు ప్రత్యామ్నాయంగా ఆరు తడి పంటలను వేసుకోవాలని సూచించినప్పటికీ ముఖ్యంగా వరి పండించే రైతులతో పాటు కూరగాయల సాగుపై కూడా ఈ ప్రభావం చూపుతోంది. మబ్బు, మేఘాలు వచ్చి పోవడమే తప్ప వాన కురవకపోవడం వల్ల జూలై నెలలో కూడా వేసవికాలం తలపిస్తోంది. రుతుపవనాల ఆలస్యం ఆపై మండ కోడి పరిస్థితుల్లో దంచి కొడుతున్న ఎండలకు తోడు ఉక్కపోత వల్ల ప్రజలు సతమతమవు తున్నారు.



**- వానలు సంవృద్ధిగా కురవాలని కప్పతల్లి ఆటలు...**

మండల కేంద్రంలో సోమవారం ఉదయం వర్షాలు సంవృద్ధిగా కురవాలని కప్పతల్లి ఆటను ఆడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం మొదలై సుమారు 45 రోజులు గడుస్తున్న సంవృద్ధిగా వర్షాలు పడక, ఇప్పటికి పంటలు వేయలేక రైతులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా వానదేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని కోరుకున్నట్లు తెలిపారు. సాంప్రదాయంగా వస్తున్న కప్పతల్లి ఆటను డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేసుకుంటూ, పాటలు పాడుతూ బిందెలతో నీళ్లు పోయడం వల్ల ఆ వానదేవుడు అనుగ్రహించి వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయని, అనాదిగా వస్తున్న సంప్రదాయాన్ని నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరపు రాజేందర్, దాసరపు రాజెల్లయ్య, దాసరపు రాజు, ఓదెలు, దాసరపు అశోక్, దాసరపు క్రాంతి కుమార్, కొమురయ్య, దాసరపు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో చిరుత సంచారం

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలో చిరుత సంచారంతో మండల రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని రాగట్లపల్లి చెందిన రైతు రాయం సురేశ్ పొలం గట్టు వద్ద నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో రెండు మీటర్ల దూరంలో చిరుత గాండ్రింపు తో దాన్ని చూసి కంగుతిన్నాడు. వెంటనే పరుగెత్తుకుంటూ వెళ్లి ఓ చోటుకు చేరుకునే లోపు చిరుత సమీప వాగులోని తుంగలోకి చొరబడింది. దీంతో తోటి రైతులకు, అటవీశాఖ అధికారులకు సమాచారమివ్వడంతో ఎఫ్ఆర్వో శ్రీహరిప్రసాద్, సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని చిరుత కాలి ముద్రలను పరిశీలించారు. ఇటీవల బోనాలలో ఉన్న చిరుత రాగట్లపల్లికి చేరుకుని ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. రైతులు ఒంటరిగా ఎవరూ పొలాల్లోకి వెళ్లవద్దని సమూహంగా ఉండాలని సూచించారు. వారి వెంట ఎఫ్ఎస్వో సకారాం నాయక్, సిబ్బంది ఉన్నారు.

# షాపింగ్ మాల్.. వసతులు నిల్..!

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఇటీవల ప్రారంభించిన ఓ షాపింగ్ మాల్ కు వెళ్లే కష్టమర్లను వసతుల లేమి వెక్కిరిస్తూ స్వాగతం పలుకుతుంది. వినియోగదారులను ఆకర్షించడం కోసం హంగులు, ఆర్భాటాలు ఏర్పాటు చేసిన యాజమాన్యం కష్టమర్ల కోసం వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తుంది. ఈ క్రమంలో ఆ షాపింగ్ మాల్ లో కొనుగోలు కోసం వెళ్లే కష్టమర్లు వసతుల లేమితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**- నో లిఫ్ట్ ఓన్లీ వాక్**

జగిత్యాలలో మూడు అంతస్థుల భవనంలో ప్రారంభించిన ఈ షాపింగ్ మాల్ ఒక్కో అంతస్తుకు ఒక్కో విభాగాన్ని కేటాయించింది. అయితే లిఫ్ట్ సౌకర్యం కల్పించకపోవడంతో మధ్య వయసు వారు, వృద్దులు, పిల్లలు,మహిళలు మూడు అంతస్తులు మెట్లు ఎక్కి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విపరీతమైన రద్దీతో క్రిక్కిరిసి పోయి ఉన్న షాపింగ్ మాల్ లో మూడంతస్థుల పైకి వెళ్లి బట్టలు కొనుగోలు చేసి అప్పటికే అలసి పోతున్న కష్టమర్లు మెట్ల ద్వారా కిందికి దిగాలంటే చుక్కలు కనిపిస్తున్నాయని పలువురు కష్టమర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- త్రాగు నీటికి తిప్పలే**

షాపింగ్ మాల్లో డిస్కౌంట్ సేల్ ఆఫర్లు ఉన్నాయని ఎగబడి మరీ కొనుగోలు కోసం వెళ్తున్న జనం అక్కడ క్రిక్కిరిసిన కష్టమర్లతో కనీసం దాహార్తిని కూడా తీర్చుకోలేక పోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టమర్ల కోసం త్రాగునీటి వసతి కల్పించవలసిన షాపింగ్ మాల్ యాజమాన్యం ఎక్కడో ఓ చోట అది కూడా సరిపడని విధంగా నీటిని ఏర్పాటు చేస్తున్నారు. దీంతో దాహార్తి మూడు ఫ్లోర్లలో వెతకవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. కష్టమర్లకు త్రాగునీటి వసతి కల్పించని యాజమాన్యంపై కష్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- డ్రెస్ చేంజ్ కోసం రూముల కొరత**

దుస్తులు కొనుగోలు చేసిన తర్వాత వాటిని ధరించి చూసుకోవడానికి ప్రతి డ్రెస్సెస్ షో రూం లో ప్రత్యేకంగా గదులు ఏర్పాటు చేస్తుంటారు. అయితే ఈ షాపింగ్ మాల్ నిర్వాహకులు మాత్రం డ్రెస్ చేంజ్ రూములు కూడా కష్టమర్లకు సరిపడా ఏర్పాటు చేయకపోవడం, ఉన్న రూములలోనూ దుస్తుల సంచుల గుట్టలతో నిండిపోయి దుస్తులు సరిగా ధరించడానికి అనువుగా లేదని చర్చ కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో కొనుగోలు చేసిన దుస్తులు ధరించి సరి చూసుకోవడం కోసం కష్టమర్లు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. పురుష కష్టమర్లు అయితే షాపింగ్ మాల్ లోని ఏదో ఒక మూలకు వెళ్లి బట్టలు మార్చుకోవడం షాపింగ్ మాల్ నిర్వాహకుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా నిలుస్తుంది.

**- పార్కింగ్ కు ఇబ్బందులు**

షాపింగ్ మాల్ కు కొనుగోలు కోసం వెళ్లే కష్టమర్లు తమ ద్విచక్ర వాహనాలను కార్లను రోడ్లపైనే పార్కు చేస్తున్నారు. ఈ క్రమంలో నిత్యం రద్దీగా ఉండే ఆ రోడ్డు వైపు తీవ్రమైన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి వచ్చి పోయే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రద్దీ గా ఉండే ఈ మార్గంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్న ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. మరో వైపు ఈ షాపింగ్ మాల్ సెల్లార్ నిర్మాణం ఇంకా కొనసాగుతుండటం గమనార్హం.

**- నాణ్యత లేని దుస్తులకు డిస్కౌంట్ ముసుగు**

జగిత్యాలలో ఈ షాపింగ్ మాల్ వస్త్ర రంగంపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఆశాడ మాసంలో కొనుగోళ్ళతో రద్దీగా ఉండాల్సిన దుకాణాలు ఈ షాపింగ్ మాల్ డిస్కౌంట్ సేల్ దెబ్బకు దివాలా తీసే పరిస్థితులు నెలకొన్నాయి. డిస్కౌంట్లను నమ్మి తీరా ఇక్కడికి కొనుగోలు కోసం వెళ్లే కష్టమర్లకు నాణ్యత లేని దుస్తులను అంటగడుతున్నారు. ఇవి నచ్చకుంటే బ్రాండెడ్ తీసుకోండి వీటికి ఎలాంటి డిస్కౌంట్ ఉండదని తెల్చి చెప్పడంతో కొందరు చేసేదేమి లేక అధిక ధరలకు డ్రెస్ లు కొనుగోలు చేశామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని రకాలుగా కష్టమర్లను ఇబ్బందులకు గురి చేస్తున్న "మోసం" షాపింగ్ మాల్ పట్ల సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకుని వినియోగదారుల హక్కులను కాపాడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే బీసీల అభివృద్ధి

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోనే బీసీల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరు కాగా,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు. సిరిసిల్ల పట్టణంలోని నేతన్న విగ్రహం నుండి గాంధీ చౌక్ మీదగా అంబేద్కర్ చౌరస్తా వరకు వరకు సాగిన ర్యాలీలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు ఆమోదం తెలిపినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. కుల గణనను దేశ సామాజిక పరిస్థితులకు ఎక్స్‌రేగా రాహుల్ గాంధీ అభివర్ణించారన్న ఆయన తమ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రంలో కుల గణన సమర్థవంతంగా నిర్వహించావన్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఆర్థిక, ఉద్యోగ రాజకీయ, కుల సర్వే ప్రక్రియ చేపట్టడం జరిగిందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కాకున్నా బీసీలకు అండగా ఉంటున్నారని,అసెంబ్లీ లో బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ బిల్లు ప్రవేశ పెడితే దాన్ని నేను బలపరిచే అవకాశం రావడం పూర్వ జన్మ సుకృతమని అభివర్ణించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన బీసీ కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారని కొనియాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణ చెసి 9వ షెడ్యూలు చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బీసీలు అందరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అండగా ఉండాలని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం నరసయ్య, కత్తెర దేవదాస్, గ బొప్ప దేవయ్య తోపాటు అన్ని వార్డుల ఇన్చార్జిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 16న పెద్దపెల్లికి రానున్న పలువురు మంత్రులు

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈనెల 16వ తేదీ బుధవారం రోజున పెద్దపల్లికి రాష్ట్ర మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు లతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న సభకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**- నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇసుక, మోరం కేటాయింపు**
**- ట్రాక్టర్ ఇసుక రవాణాకు 1500 రూపాయలు మించి చెల్లించవద్దు**
**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణ పై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణానికి అవసరమైన స్టీల్, సిమెంట్, కంకర, ఇటుక ధరలు పెరగకుండా నియంత్రించాలని అన్నారు.ఇసుక సమస్య లబ్దిదారులకు రాకుండా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని అన్నారు. వార్తా పత్రికలో ఇసుక 6 వేలకు అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నాయని, దీని పై మండల స్థాయిలో తహసిల్దార్‌లు దృష్టి సారించాలని, లబ్దిదారుల పై రవాణా ఖర్చు మినహా ఇసుక కొనుగోలు నిమిత్తం ఎటువంటి భారం పడటానికి వీలు లేదని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వద్ద అధిక ధరలకు ఇసుక ఎవరు విక్రయిస్తున్నారో విచారించాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా జర్గకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మండలంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక రవాణా కోసం తీసుకుంటే సమాచారం అందించాలని, అటువంటి వారి వారిపై పోలీస్ కేస్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఇంటి నిర్మాణానికి మోరం ఎంత అవసరం అవుతుందో పక్కా లెక్కలు వేయాలని అన్నారు. సిరిసిల్ల, వేములవాడ లో మోరం అక్రమ రవాణా జర్గకుండా చూడాలని అన్నారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇసుక, మోరం కేటాయింపు చేయాలని అన్నారు.మండల అధికారులు సెలవు రోజుల్లో హెడ్ క్వార్టర్‌లో అందుబాటులో ఉండాలని, ఏదైనా వ్యక్తిగత పని పై ఉండలేకపోతే ప్రత్యామ్నాయ అధికారి అందుబాటులో ఉంచాలని అన్నారు.రైతులు లబ్దిదారుల ఉంటే వారి ట్రాక్టర్‌లను కూడా ఉపయోగించి ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక, మోరం తరలింపు అనుమతుల మేరకు మాత్రమే జరగాలని, అనుమతి పత్రాలు లేనిది జర్గడానికి వీలు లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా నోటి మాటతో ఇసుక, మోరం తరలించడానికి వీలు లేదని, సరియైన అనుమతి పత్రాలతో మాత్రమే రవాణా చేయాలని లేనియెడల అట్టి వాహనాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు జిల్లా గ్రామీణ అబివృద్ధి అధికారి శేషాద్రి, పీడీ హౌసింగ్ శంకర్, జెడ్పీ సి.ఈ.ఓ. వినోద్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్‌లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## నారాయణ పాఠశాలలో వన మహోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



వనమహోత్సవంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని నారాయణ పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వనమహోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ నారాయణ విద్యాసంస్థల జిఎం.గోపాల్ రెడ్డి,డీజీఎం వెంకటరమణ రెడ్డి, కరీంనగర్ జోనల్ ఏజిఎం అన్నమనేని చైతన్య రావు, ఆర్ ఐ చీటీ సత్యం రావులు హాజరై విద్యార్థినీ,విద్యార్థులతో పలు రకాల మొక్కలు నాటించి మొక్కల ప్రాముఖ్యతను,పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం.శాంతి కిరణ్,ఏవో పి.రాజేశం,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు,తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, వేములవాడ**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ప్రవేశించిన ఎమ్మెల్యేకి దేవస్థానం అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వస్తితో స్వాగతం పలికారు.స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అద్దాల కళ్యాణ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో రాదాబాయి ఎమ్మెల్యేకి శేష వస్త్రం కప్పి,స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు,ఏఈఓలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జి అశోక్ కుమార్,ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ, ఇన్స్పెక్టర్ ఎం.రాజేందర్, ఆలయ ఉద్యోగులు కూడా ఉన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణి చేయాలి

**- రెండేళ్లుగా పంపిణి చేయని ప్రభుత్వం**
**- పెంపకం దారులపై తీవ్ర భారం**
**- మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణకాంత్ యాదవ్**

**సూర్య గంభీరావుపేట**



గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు వెంటనే పంపిణీ చేయాలని మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గొర్రెలు మేకలకు ఏడాదికి నాలుగు సార్లు నట్టల నివారణ మందులు వేయాల్సి ఉంటుందని, ప్రభుత్వం నుండి ఏడాదికి రెండుసార్లు పంపిణీ చేసేదని రెండేళ్లుగా పంపిణీ చేయడం లేదని దీంతో గొర్రెలు మేకల పెంపకం దారులపై తీవ్ర భారం పడుతోందని మండిపడ్డారు. ప్రభుత్వం మందులు సరఫరా చేయకపోవడంతో ప్రైవేట్ దుకాణాలను యాదవులు ఆశ్రయించటంతో ఆర్థికంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం వర్షాకాల సీజన్ కావడంతో నట్టల నివారణ మందులను జీవాలకు తాగిపిస్తే ఆరోగ్యవంతంగా ఉంటాయని బరువు పెరిగి లాభదాయకంగా ఉంటుందని అన్నారు. మండలంలో మొత్తం గొర్రెలు 32వేలు, మేకలు 12వేల వరకు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలని కృష్ణ కాంత్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

## గొర్రెల చోరీ నిందితులను పట్టుకోవాలి

**- ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి**

**సూర్య బోయినపల్లి**



మండలం కొదురుపాకలో గొర్రెల చోరీ నిందితులను వెంటనే పట్టుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. కోదురుపాకలో సోమవారం బాధిత యాదవులతో మాట్లాడి చోరీ సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక పోలీసులతో మాట్లాడి వెంటనే చోరీకి పాల్పడిన వ్యక్తులను పట్టుకోవాలని కోరారు. కొదురుపాకకు చెందిన పెంజర్ల తిరుపతికి చెందిన 21 గొర్రెలు, మల్యాల బాలయ్య కు చెందిన 10, ఎల్లయ్యకు చెందిన ఏడు గొర్రెలు దొంగలు ఎత్తుకెళ్లారు. దీనిపై పోలీసులు వెంటనే స్పందించి నిందితులను పట్టుకోవాలని యాదవులకు న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు వీరవేణి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజావాణితో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణికి మొత్తం 244 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 75, హౌసింగ్ శాఖకు 64, డీఆర్డీఓకు 32, ఉపాధి కల్పన అధికారికి 15, జిల్లా విద్యాధికారికి 11, ఎస్ డీసీ, జిల్లా పంచాయతీ అధికారికి ఏడు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారికి 6, నీటి పారుదల శాఖకు 4, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 3, ఏడీ మైన్స్, జిల్లా వైద్యాధికారికి రెండు చొప్పున, ఎక్సైజ్ శాఖ, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా అటవీ శాఖ, మత్స్య శాఖ, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ ఎస్ఎల్ఆర్, సీపీఓ, ఈడీఎంకు ఒకటి చొప్పున వచ్చాయి. ఆయా అర్జీలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన అంటే ఇదేనా...

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధిక ధరలకు ఇసుకను అమ్ముతున్నారని కట్టడి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట ఆగయ్య,జిందం చక్రపాణి మాట్లాడుతూ గతంలో 1000 రూపాయలకు ట్రిప్పు ఇసుక లభించేదని ప్రజా పాలనలో 4500లకు ట్రిప్పు అమ్ముతున్నారని అన్నారు.సామాన్యుడు ఇంటి నిర్మాణం చేపట్టలేక సతమతం అవుతున్నాడని, దీనిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇసుక నియంత్రణ చేయాలని కోరారు.వారానికి మూడుసార్లు ఇసుకకు అనుమతి ఇవ్వాలని తద్వారా ఇందిరమ్మ ఇండ్లు,ఇతర గృహ అవసరాలు తీరుతాయి అన్నారు. సిరిసిల్లలో 260 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ మంజూరు చేసిందని ఏ విధంగా ఎంపిక చేశారో ప్రజలకు వివరించాలన్నారు.అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని మిగిలిన 800 మందికి ఇండ్ల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగుసార్లు ప్రజలచే చిత్కారం పొందిన నాయకులు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఇది ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ఇసుక ధరల నియం త్రణ,అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకుంటే భారత రాష్ట్ర సమితి పోరాటాన్ని మొదలు పెడుతుందని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు ప్రవీణ్,ఎండి సత్తార్,గుండ్లపల్లి పూర్ణచందర్, గుండారపు కృష్ణారెడ్డి,గుగులోతు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కార్య వర్గం కృషి చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఈనెల 9న నిర్వహించిన టి యు డబ్ల్యు జే, ఐ జేయు జిల్లా శాఖ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యుల పరిచయ కార్యక్రమం సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సురేంద్ర కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి ఇమ్రాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాల చారి, రాష్ట్ర మీడియా సెల్ సభ్యులు టీవీ సూర్యం, దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు ఆదిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందిస్తూ వారి సంక్షేమమే ధ్యేయంగా నూతన కార్యవర్గ సభ్యులు పని చేయాలని



సూచించారు. జర్నలిస్టుల వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం కోసం ఆరోగ్య భీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ఆ దిశగా నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. జిల్లా కార్యవర్గ సమావేశాలను క్రమం తప్పకుండా ప్రతి నెల ఏదో ఒక మండల కేంద్రంలో నిర్వహిస్తూ స్థానిక జర్నలిస్టుల సమస్యలను తెలుసు



కునే ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల వరకే విభేదాలు ఉంటాయని, ఎన్నికల అనంతరం అందరం కలిసికట్టుగా ఉండి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి జర్నలిస్టులకు యూనియన్ నుండి గుర్తింపు కార్డులతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ ఆలీ అల్లె రాము, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహ కార్యదర్శులు చంద్రశేఖర్, చింతల నరేష్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా సమాజానికి తీన్మార్ మల్లన్న బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

## - మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ - తీన్మార్ మల్లన్న పై ఫిర్యాదు

**సూర్య జగిత్యాల**

ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, మహిళ సమాజాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావా వసంత సురేష్ అన్నారు. కవితపై మల్లన్న వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం జగిత్యాల నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లలో బి ఆర్ ఎస్ నాయకులు జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు కాపాడిన కల్వకుంట్ల కవిత బిసి ల కోసం పోరాటం చేస్తే ఒక బీసీ బిడ్డవి అయి ఉండి



ఇలాంటి నీచపు వ్యాఖ్యలు చేయడం యావత్ మహిళా సమాజాన్ని అవమానించినట్లే అని వసంత అన్నారు. తీన్మార్ మల్లన్నను శాసనమండలి సభ్యత్వాన్ని తొలగించి ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్సీగా కొనసాగే హక్కు మల్లన్నకు లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలపడానికి వచ్చింది బీసీ బిడ్డలే అని తెలిసి కూడా వాళ్ళ మీద దాడులు చేయించడం అంటేనే బీసీ సమాజానికి ఏమి సందేశం ఇస్తున్నావో అర్థం అవుతుందనీ వసంత ప్రశ్నించారు. ఇలాంటి క్రిమినల్ అలోచన కలిగిన తీన్మార్ మల్లన్న బీసీలకు, మహిళల ఏం న్యాయం చేయగలరని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై గౌరవం లేని మల్లన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాక్స్ చైర్మన్లు, మాజీ AMC చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్

**సూర్య ధర్మపురి**

పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం బుగ్గారం మండలంలోని యశ్వంతరవుపేట శేకల్ల సిరికొండ మద్దునుర్ గోపాలపూర్ బుగ్గారంలతోపాటు పలు పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులచే తపస్ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రొట్టె శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. 317 జీవో బాధితులందరికీ న్యాయం చేసి వారి



కుటుంబంతో కలపాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీ.ఏలను ఇస్తూ పిఆర్సి కమిషన్ వేసి వెంటనే మధ్యంతర భృతిని ప్రకటించాలని కోరారు. అంతే కాకుండా పీజీహెచ్ఎం ప్రమోషన్లు బదిలీ తరువాత చేపట్టాలని అన్నారు. మహిళా ఉపాధ్యాయులు చైల్డ్ కేర్ లీవ్నీ తమ సర్వీస్ కాలంలో ఎప్పుడైనా వాడుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. 2008 డీఎస్సీలో క్వాలిఫైడ్ ఐన ఉపాధ్యాయులను 2024 డీఎస్సీలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఎంపిక చేసిన ప్రభుత్వం అట్టి ఉపాధ్యాయులందరికీ వెంటనే జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడగగానే తపస్ సంఘానికి సభ్యత్వం చేసి సంఘ బలోపేతానికి సహకరించిన బుగ్గారం మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పేరు పేరునా రొట్టె శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బుగ్గారం తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రకాష్ కిషోర్, జిల్లా కార్యదర్శి రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాఠశాలలో ప్రవేశాలకై సర్వే

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనిలో నూతనంగా ఏర్పాటైన ప్రాథమిక పాఠశాలలో ప్రవేశాలకై సోమవారం విద్యాశాఖ సిబ్బంది స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ రిసోర్స్ పర్సన్,అంగన్ వాడి టీచర్,పరేన్స్ కమిటీ సభ్యులు మాదాపూర్ కాలనీనందు సర్వే నిర్వహించి సర్వేలో 30 మంది విద్యార్థులను



గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మినారాయణ,ఆర్పి ఇర్ఫాన బేగం, అంగన్ వాడి టీచర్ అనసూయ, పేరెంట్స్ కమిటీ సభ్యులు షేక్ అజర్, రిహన బేగం, సి.ఆర్.పిలు టి.సత్యనారాయణ రావు,దేవేందర్, పి.గంగాధర్మాన్విత, జ్యోతిలు పాల్గొన్నారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపులో భాగంగా పారిశుధ్య పనులను పరిశీలించిన కమీషనర్ రవీందర్

**సూర్య కోరుట్ల టౌన్**

ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు. పలు వార్డులలో తడి చెత్త,పొడి చెత్త హానికార చెత్త వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని చెప్పారు.వానకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.కాలువల్లో పేరుకుపోయిన చెత్త,వ్యర్థాలను జేసీబీతో తొలగించారు.కాలనీల్లో రోడ్ల పక్కన పెరిగిన ముళ్ల పొదలు,పిచ్చి మొక్కలను సిబ్బందిచే తొలగించి శుభ్రం చేపించారు.రోడ్లపై అక్కడక్కడ నిలువ ఉన్న నీరుని తొలగించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, జవాన్లు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**సూర్య, రాయికల్**

మండలంలోని మూటపెల్లి ప్రాథమిక పాఠశాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మనేని ప్రశాంత్ రావు,గ్రామ శాఖ అధ్యక్షులు అలుపట్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పూదరి వేణు,యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తొగరి చిన్న,ఉపాధ్యక్షులు బెక్కెం రాకేష్, పాఠశాల చైర్మన్ పందిరి వనిత, పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పి.ఆర్.టి.యు.టి.ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**సూర్య ఎండపల్లి**

పిఆర్టియుటిఎస్ ఎండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో పిఆర్టియుటిఎస్ 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మ రవి, జోగం శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో మా పిఆర్టియుటిఎస్ సంఘం ఎప్పుడు ముందుంటుందని సంఘ సభ్యత్వాలను స్వీకరించి సంఘ అభివృద్ధిలో ఉపాధ్యాయులందరూ సహకరించాలని కోరడం జరిగింది. అలాగే పిఆర్టియుటిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి సంతోష్ ప్రమోషన్లతో కూడిన బదిలీలను నిర్వహించాలని, పెండింగ్ బిల్లులు సత్వరమే చెల్లించాలని, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా సంఘ సభ్యత్వాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి సంతోష్, జిల్లా కార్యదర్శి ధర్మేందర్, జిల్లా నాయకులు శ్రీనివాసరెడ్డి, వెల్గటూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ నర్సింగం, శ్రీధర్ రెడ్డి ఇతర నాయకులు వి ప్రశాంత్, ఆంజనేయులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 41 పిర్యాదులు, వినతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతతో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిషనల్ అధికారి మధుసూదన్, కోరుట్ల, మెట్పల్లి, రెవెన్యూ డివిజనల్ అధికారి జి వాకర్ రెడ్డి శ్రీనివాస్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 15 జూలై 2025 5


# గ్రామాలలో ప్రభుత్వ పాలన సజావుగా జరగాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జూలై చివరి నాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి
- గ్రౌండింగ్ చేసిన ఇందిరమ్మ ఇండ్లను సెంట్రల్ యాప్ లో నమోదు చేయాలి
- గ్రామాల్లో మల్టీ పర్పస్ వర్కర్లకు బీమా కల్పించాలి
- ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, తదితర అంశాల పై మండల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గ్రామాలలో ప్రభుత్వ పాలన సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, తదితర అంశాలపై మండల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతి మండలంలో వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ పనుల కింద గుంతల తవ్వకం పనులు చేపట్టాలని, ఉపాధి హామీ పనుల క్రింద కనీస సరాసరి వేతనం 307 రూపాయలు ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ క్రింద తప్పనిసరిగా ఎత్తైన మొక్కలు మాత్రమే నాటాలని , మన నర్సరీలో లభించని పక్షంలో బయట నుంచి తెప్పించాలని అన్నారు. నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్‌డేట్ చేయాలని అన్నారు. జూలై చివరి నాటికి మొక్కలు నాటే ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఉపాధి హామీ క్రింద మంజూరైన పనులు గ్రౌండ్ చేసి పూర్తి చేయాలని కలెక్టర్



సూచించారు. ప్రతి మండలంలో కనీసం 20 ఎకరాలను ఎంపిక చేసి కమ్యూనిటీ ప్లాంటేషన్ చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామంలో కనీసం 5 చోట్ల సామాజిక ఇక్కడ గుంతల తవ్వకం చేపట్టాలని, వారం రోజులలో ఈ పనులను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన తో లింక్ చేస్తుందని, దీనికి సంబంధించిన యాప్ లో సర్వే పనులు మరో 70 గ్రామాలలో పెండింగ్ ఉన్నాయని, ఈ గ్రామాలలో గ్రౌండింగ్ చేసిన ఇందిరమ్మ ఇండ్లను సెంట్రల్ యాప్‌లో పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమల వ్యాప్తి జర్గకుండా పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని అన్నారు. మండలంలో ఉన్న సంక్షేమ హాస్టల్స్‌లో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా పరిశీలించాలని అన్నారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని, ప్రజలకు పూర్తి స్థాయిలో సీజనల్ వ్యాధులను నియంత్రణ పై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న మల్టీ పర్పస్ వర్కర్లకు మనమే ప్రీమియం చెల్లించి పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జేజేవై క్రింద బీమా తీసుకోవాలని, ఉపాధి హామీ కూలీలకు కూడా బీమా ఉండేలా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శుల క్షేత్రస్థాయిలో ఎక్కడా అవినీతికి ఆస్కారం ఉండకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, పీడి హౌసింగ్ రాజేశ్వర్ రావు, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిడిఓలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్‌లో... బహుజనగణమన పుస్తకావిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జూలూరు గౌరీశంకర్ రచించిన 'బహుజనగణమన' పుస్తకాన్ని సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ జూలూరి గౌరీశంకర్ బహుజనగణమన పుస్తకంలో బహుజనుల యొక్క సాధక బాధకాల పైన అనాదిగా బహుజనలు పడుతున్న ఇబ్బందుల పైన సుదీర్ఘమైనటువంటి, కవితా సంపుటిని రచించి, ఈ బహుజనుల యొక్క బాధలను కళ్ళకు కట్టినట్లు చూపించడం జరిగిందన్నారు. తరాలు మారుతున్న తలరాతలు మారని జాతులు ఏవైనా ఉన్నాయంటే అవి బహుజనులేనని ఇప్పటికైనా మన స్వేచ్ఛ స్వతంత్ర హక్కుల కోసం ఐక్యమత్యంతో పోరాడుదామని, ఆయన రాసిన కవిత్వాలు రచనలు బహుజనులు నూతన ఉత్తేజాన్ని నింపుతాయని బహుజన్ల హక్కులను చేరుకోవడానికి, ఇవి ఆయుధాలుగా ఉపయోగపడతాయని అక్షరాలను ఆయుధాలుగా చేసి పదును పెట్టి ఆయన రాసినటువంటి రచనలు ఈ బహుజనులకు నూతన ఉత్తేజాన్ని నింపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, కమాన్ పూర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, కమాన్ పూర్ మండల మాజీ ప్రజాప్రతినిధులు కొండ వెంకటేష్, పోలుదాసరి సాయికుమార్, పెండ్లి నారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీలం శ్రీనివాస్, తోట వీరయ్య, బైరి అంజయ్య గౌడ్, పల్లె నారాయణ, కుందారపు సత్యం, ఆకుల కుమార్, ఎలబోయిన రామ్మూర్తి, భూతపల్లి కిట్టు, తోట రాజ్ కుమార్, సాన సురేష్, పొట్ల శంకర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కుంట ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కమాన్ పూర్ మండలం సర్వే నెంబరు 247లో గల ఇబ్రహీం కుంట అలియాస్ పోచమ్మ చెరువు ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారుల నుండి కాపాడాలని ఎస్సీలు వివిధ సంఘాల నాయకులతో కలిసి సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఇనగంటి భాస్కర్ రావు కుంట భూమిని ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. మంథని రెవెన్యూ, పంచాయితీ రాజ్ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్థులు ఆరోపించారు. ఆకర్మణలపై తక్షణమే విచారణ జరిపించి ఆక్రమణకు గురైన



కుంట భూమిని కాపాడాలని కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు కొమురయ్య, కనకయ్య, సంపత్, ఎమ్మార్పీఎస్ కమాన్ పూర్ మండల అధ్యక్షుడు కుక్క రవి, జిల్లా అధికార ప్రతినిధి సిరిసిల్ల శంకర్, వివిధ సంఘాల నాయకులు సీపెల్లి రవీందర్, చిప్పకుర్తి చంద్రయ్య, ఆర్ల సందీప్, కట్కూరి సందీప్, ఆర్ల శ్రీనివాస్, ఈదునూరి ఎల్లయ్య, కుక్క లింగయ్య, ఈదునూరి సంపత్, యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.

## 17న జాబ్ మేళా నిర్వహణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్‌లోని సుశ్రిత ఇన్ఫ్రా ప్రాజెక్టులో ఉద్యోగాలు కల్పించుటకు జూలై 17 గురువారం రోజున సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా ఉపాధి కార్యాలయం రూమ్ నెంబర్ 225 లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై తిరుపతిరావు తెలిపారు. సుశ్రిత ఇన్ఫ్రా ప్రాజెక్టు హైదరాబాద్ సంస్థలో 50 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు, 5 మార్కెటింగ్ మేనేజర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ ఆపై చదివి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు, ఉండాలని, ఏటి పోస్టులకు పురుషులు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు జూలై 17న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో Room No 225లో తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8121262441,9866019365,8985336947 ఫోన్ నెంబర్‌ల నందు సంప్రదించాలని తెలిపారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం

**సూర్య మంథని**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ బి.ఏ.,బీ.కాం.,బీఎస్సీ కోర్సులలో మొదటి సంవత్సరంలో ప్రవేశాలకై దరఖాస్తులు చేసుకోవచ్చునని అభ్యాసకుల సహాయ కేంద్రం సమన్వయకర్త కర్నాటి కృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజ ఒక ప్రకటనలో తెలియజేశారు. రెగ్యులర్ లేదా ఓపెన్ ఇంటర్, పాలిటెక్నిక్ లేదా ఐటిఐ మొదలైన రెండేళ్ల కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ ఓపెన్ డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి అర్హులని తెలియజేశారు. దరఖాస్తుదారులు ఆన్లైన్ ద్వారా యూనివర్సిటీ వెబ్సైట్ను సందర్శించి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అలాగే రెండవ మరియు మూడవ సంవత్సర విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజును చెల్లించాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు కళాశాలలోని అభ్యాసకుల సహాయ కేంద్రాన్ని లేదా మొబైల్ నెంబర్ 7382929649లో సంప్రదించాలని పేర్కొన్నారు.

## దరఖాస్తు గడువు పోడగింపు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అందించనున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు గడువు జూలై 17 వరకు పోడగించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి సోమవారం తెలిపారు. జిల్లాలోని సమస్త యాజమాన్యములలోని ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులకు 2025-26 విద్యా సంవత్సరమునకు గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందుటకు గాను జూలై 17 లోపు ఆన్ లైన్ http://nationalawardstoteachers.education.gov.in అనే వెబ్ సైట్ లో నమోదు చేసుకోని అట్టి (3) ప్రతిపాదనలను సంబంధిత ధృవపత్రాలతో జిల్లా విద్య శాఖాధికారి కార్యాలయం, పెద్దపల్లిలో సమర్పించాలని డీఈవో పేర్కొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడికి గాయాలు

**సూర్య ఎలిగేడు**



మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ గౌడ్ (32) గీతా కార్మికుడు వృత్తిలో భాగంగా సాయంత్రం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడి తీవ్ర గాయాఅయ్యాయి. గమనించిన తోటి గీతా కార్మికులు వెంటనే శ్రీనివాస్ గౌడ్ ను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాలు తొంటి విరగడంతోపాటు తలకు చాతిలో తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని సర్వాయి పాపన్న మాకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేగోళం శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, సుల్తానాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు పల్లె వీరయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

## మహిళల కోసం హెల్త్ క్యాంపు ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో భాగంగా మహిళా సంఘ సభ్యుల కోసం హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయ డం జరిగింది. ఈ క్యాంపులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు చేసి మందులు అందచేశారు. గ్రామంలో అందరు మహిళా సంఘం సభ్యులు చదువు నేర్చుకోవాలనే ఉద్దేశంతో "అమ్మకు అక్షర వందనం" అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.సల్మా మేడం, లాబ్ టెక్నిషియన్ శారద, మెడికల్ సిబ్బంది, ఏపీఎం శైలజ శాంతి, సీసీ శ్రీనివాస్, విఓఏలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో మౌళిక వసతులు కల్పించాలి

**- పెండింగ్ డిఎలను విడుదల చేసి, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి**
**- టి.పి.టి.యఫ్. డిమాండ్**

**సూర్య బీర్పూర్**



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత నమోదులో భాగంగా సోమవారం బీర్పూర్ మండలంలోని పలు పాఠశాలలను సందర్శిస్తూ, సమస్యలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరగడం మంచి పరిణామం అని దానికి తగ్గట్టుగా మౌళిక వసతులు కల్పించాలని, అవసరమైన చోట విద్యార్థులు ఉపాధ్యాయ నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేస్తూ, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు,తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పి.ఎస్.హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేసి, డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మాడల్ స్కూల్ ఉపాధ్యాయులకు. 010 ద్వారా వేతనాలు చెల్లించాలి. కేజీబీవీ,యూఆర్ఎస్ ఉపాధ్యాయులు సిబ్బందికి కనీసం మూలవేతనం చెల్లించాలని, మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేల్స్‌ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలను స్వాధీనం చేసుకొని జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయు లకు పెండింగ్‌లో ఉన్న స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్, మండల బాధ్యులు గొడుగు మధుసూదన్, కడారి ప్రకాష్, అర్మూర్ భీమారాజాం, మేరుగు విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు**

**సూర్య సారంగాపూర్**



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు నిజా మాబాద్ పార్లమెంట్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ పై వెంటనే చట్టరీత్య చర్యలు తీసుకోవాలని సారంగాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు డిమాండ్ చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామా బాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలకు నివసిస్తూ సోమవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల తీన్మార్ మల్లన్న ప్రజాక్షేత్రంలో తిరగనివ్వమని ఈ సందర్భంగా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని కోరారు. తీన్మార్ మల్లన్న పై చట్టరితే చర్యలు తీసుకునే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, మాజీ సర్పంచ్ ఉద్యమ నాయకులు బైరి మల్లేశం, ఒడ్నాల జగన్,చుక్క అంజి, సాంబారు గంగాధర్, మ్యాకల జలంధర్, అత్తి నేని నరేష్, హను మండ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనగణమన పుస్తకావిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల కేంద్రంలోని సెంటినరీ కాలనీ అంబేద్కర్–పూలే చౌక్‌లో గల అంబేద్కర్–పూలే విగ్రహాల వద్ద సోమవారం జూలూరి గౌరీశంకర్ రచించిన బహుజనగణమన పుస్తకాన్ని బహుజన నాయకులు ఆవిష్కరించారు. బడుగు, బలహీన వర్గాల బాధలతో పాటు బహుజనులకు రాజ్యాధికార ఆవశ్యకతను కవితా సంపుటి రూపంలో తన భావాలను ఈ పుస్తక రూపంలో వ్యక్తపరిచారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేధరవేన కుమార్ యాదవ్, బహుజన నాయకులు కాపురబోయిన భాస్కర్, ఆసం తిరుపతి, బుర్ర శంకర్, మేడగొని రాజన్న, ధర్ముల రాజ సంపత్, గుండం రవి, మంథని సమ్మయ్య, సల్పాల సదానందం, కాట అనిల్, బీసగోని శ్రావణ్, గుమ్మడి ప్రసాద్, వేగోళపు అనిల్ పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న రైతు

**- రెవెన్యూ రికార్డులలో ఇదే మొదటిసారి**
**- రైతుకు అభినందనలు తెలిపిన అధికారులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రెవెన్యూ రికార్డులలో పొరపాటున నమోదైన వ్యవసాయ భూమిని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తిరిగి స్వంత భూమి యజమానికి విక్రయ దస్తావేజు ద్వారా అప్పగించిన సంఘటన కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంది. పెగడపల్లి గ్రామానికి చెందిన ఓజ్జే శ్రీనివాస్‌కు సర్వే నెంబర్ 31/a/2లో 0.11 గుంటల విస్తీర్ణం గల వ్యవసాయ భూమి కలిగి ఉన్నారు. అయితే రెవెన్యూ రికార్డులలో పొరపాటున అదే గ్రామానికి చెందిన కోరే మల్లయ్యకు నమోదు కావడంతో అతనికే కొత్త పట్టాదారు పాసుపుస్తకం జారీ చేశారు. అయితే ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన గ్రామంలో భూభారతి కార్యక్రమంలో ఆర్జి ధారైన శ్రీనివాస్ తన వ్యవసాయ భూమిని పొరపాటుగా కోరే మల్లయ్య పేరుపై నమోదయిందని పేర్కొంటూ ఆర్జీ సమర్పించారు. ఈ విషయం తెలిసిన మల్లయ్య స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆ వ్యవసాయ భూమిని తిరిగి విక్రయ దస్తావేజు ద్వారా ఆర్జిదారుకు పట్టా చేసి నిజాయితీ చాటుకున్నారు. రెవెన్యూ రికార్డులలో స్వచ్ఛందంగా రైతు ముందుకు వచ్చి సొంత రైతుకు భూమిని అప్పగించడం ఇదే మొదటిసారి. అతని నిజాయితీకి తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, నాయబ్ తహసిల్దార్ గర్రెపల్లి శంకర్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు, అభినందనలు తెలిపారు.

## తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు

**సూర్య, రాయికల్**



బి.ఆర్.యస్ పార్టీ నిజామబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సి కల్వకుంట్ల కవితపై తీన్మార్ మల్లన్న (ఆలియాస్ చింత పండు అనిల్ కుమార్) అనుచిత వాఖ్యలుచేసి,వారి ఆత్మ అభిమానం దెబ్బతీసేలా మాట్లడడాన్ని రాయికల్ మండల,పట్టణ బి.ఆర్. యస్ పార్టీ పక్షనా తీవ్రంగా ఖండిస్తూ అతనిపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలనీ స్థానిక పోలీస్ స్టేషన్‌లో నాయకులు ఫిర్యాదు చేశారు. తెలం గాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ కవితపై సభ్యకరమైన మాటలు మాట్లాడడం హేయనీయమైన చర్య అనీ, మల్లన్నపై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్,ఎలిగేటి అనిల్,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మారంపెల్లి రాణి, మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, సాయికుమార్, వల్లకొండ మహేష్, మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, మైనార్టీ అధ్యక్షుడు చాంద్ పాషా,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి వేణు,నాయకులు భూక్య లక్ష్మి,శ్రీరాముల సత్యనారాయణ,జానా గంగా ధర్, ప్రశాంత్ రావు, అడేపు కృష్ణ,లింగం గౌడ్,బాబ్లు,హరీష్,తిరుపతి, వినోద్, రాంచంద్రం, మహేష్, అజ్జు, కుమార్,చంద్రయ్య,దారవత్ శ్రీను, రజీనికాంత్, రాజేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**సూర్య,రాయికల్**



పీఆర్ టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సోమవారం రాయికల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కస్తూరి బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులకు ఆప్షనల్ సెలవులు మంజూరు చేసి,వారి సమస్యలు పరిష్కరించాలని, డీఎస్సీ 2008 కాంట్రాక్టు ఉపాధ్యాయులకు వేతనాలు వెంటనే మంజూరు చేయాలని,బదిలీలు,ప్రమోషన్లు, చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధాన్నాన్ని పునరుద్ధారించాలని పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాన్ని వెంటనే మంజూరు చేయాలని,317 జీవో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టియు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బొమ్మకంటి రవికుమార్,పొన్నం రమేష్, గాజంగి రాజేశం,మాడిశెట్టి వినోద్,రాజ్ మహమ్మద్,జిల్లా బాధ్యులు గుర్రం శ్రీనివాస్,దొంతి సతీష్ మండల అసోసియేట్ అధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్, మండల కార్యదర్శి ఉషకోల రాము తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల నియోజకవర్గంలో పేదలకు ఇండ్లు ఇవ్వాలి

**సూర్య,రాయికల్**



జగిత్యాల నియోజకవర్గంలో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటివరకు నిర్మాణం చేయుటకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు ఆందోళనలో ఉన్నారనీ, రాయికల్ మండల బి.ఆర్.ఎస్. సమన్వయ కమిటీ సభ్యులు కంటే గంగారాం అన్నారు. పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లు గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లాగా ఆగిపోతాయని ప్రజలు భయపడుతున్నారనీ, జగిత్యాల జిల్లాలో నాయకుల మధ్య సఖ్యత లేకపోవడంతోనే వర్గాలుగా విడిపోయి అధికారిక కాంగ్రెస్ పార్టీ తరచుగా వీధికెక్కడంతో ప్రజలకు రావలసిన పథకాలు ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో జాప్యం జరుగుతున్నదనీ ఆయన అన్నారు. ఇకనైనా సంబంధించినా అధికారులు,పాలకులు స్పందించి తక్షణమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టవలసిందిగా డిమాండ్ చేస్తున్నామణి ఆయన అన్నారు.

## తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఈసీ మెంబర్‌గా కరుణాకర్ రెడ్డి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



హైదరాబాద్ ఒలంపిక్ భవనంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశం ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఈసీ మెంబెర్‌గా కర్ణాకర్ రెడ్డిని ఎన్నుకున్నారు. కరుణాకర్ రెడ్డి గతంలో పెద్దపెల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. తన సేవలను గుర్తించి కబడ్డీ అసోసియేషన్ ఈసీ మెంబెర్‌గా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. తన నియమానికి సహకరించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మయ్య, ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు అందరు పీడీలు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీ మెంబర్‌కు సన్మానం

**సూర్య ఎలిగేడు**



ఇటీవల తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా ప్రమాణస్వీకారం చేసి మొదటి సారిగా కరీంనగర్‌నకు విచ్చేసిన ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బుర్ర ఆంజనేయులు గౌడ్‌ని ఆయన నివాసములో సోమవారం రోజున భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అకినపల్లి నాగరాజు మాట్లాడుతూ వారి నియామకం మన ప్రాంతానికే గర్వ కారణమని అన్నారు. ఈ కార్యక్రమములో సేవ సంస్థ సభ్యులు తాటిపల్లి సతీష్ బాబు, కేశెట్టి లక్ష్మణ్ కుమార్, మల్యాల వేణు గోపాల్,సుద్దాల వెంకటేష్ తోర్తి శంకర్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**సూర్య ఓదెల**

ఓదెలలో ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి పెద్ద పట్నం, అగ్నిగుండ మహోత్సవం అంగరంగ వైభవంగా ముగిశాయి. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మల్లన్న స్వామి అని భక్తుల కొలుస్తారు. దాదాపు అన్ని దేవాలయాల జాతర ఉగాదితో పూర్తయితే మల్లికార్జున స్వామి దేవస్థానంలో మాత్రం ఉగాది నుంచి జాతర ప్రారంభమై దాదాపు ఐదు నెలలు సాగుతుంది. ఈ ఐదు నెలల కాలంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది జాతర ప్రతి బుధ, ఆదివారాల్లో భక్తులు పట్నాలు వేసి మొక్కులు





చెల్లించుకుంటారు. ఆదివారం ఉదయం బ్రహ్మ ముహూర్తంలో నిత్యోత్సవం, శ్రీ గణపతి పూజ, శివ పుణ్యాహవాచనము, శివ యాగ మండప స్థాపన, రాత్రి పదిగంటలకు అగ్నిగుండ ప్రజ్వలన తదనంతరం పెద్ద పట్నం కార్యక్రమం కన్నులకు పండుగగా జరిగింది. సోమవారం నాడు ఉదయం 5 గంటలకు అగ్నిగుండ ప్రవేశం, నిత్యోత్సవం, దక్ష యాగము, కథా శ్రవణం అనంతరం మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, విజయోత్సవం తీర్థ ప్రసాద వితరణతో ముగిసిన బ్రహ్మోత్సవాలు. ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయానికి ఒక ప్రత్యేకత ఉంది. పెద్ద పట్నం అగ్నిగుండ మహోత్సవాలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచే కాకుండా తెలంగాణ నుంచి గాక ఇతర రాష్ట్రలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

**- ఇక్కడున్న మరో విశేషం ఏంటంటే**

మల్లన్న సన్నిధిలో సీతారాముల దేవాలయం ఉండటం ఇంకెక్కడ లేనివిధంగా ఖండేలు రాయుడు విగ్రహం అందర్నీ ఆకర్షిస్తుంది. మల్లికార్జున స్వామి సన్నిధిలో ప్రత్యేకంగా రాజగోపురం నిర్మించడం దేవాలయానికి ప్రధాన ద్వారంగా భాసిల్లుతోంది. ఇక్కడ నిత్యం శైవ ఆగమ పద్ధతిలో పూజలు చేయడం, శివ పూజ, సహస్ర, నామార్చన, రుద్రాభిషేకం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్ని రకాల వసతులు కల్పించారు. నాయకులు ఈవో సదయ్యతో పాటు ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

# జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి బండి సంజయ్ కృషి

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి సందర్శించారు. రైల్వే స్టేషన్ అధికారులతో మాట్లాడి రైల్వే స్టేషన్ ఉన్న సమస్యలు, ప్రయాణికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైల్వే అధికారులు చెప్పిన పలు విషయాలను, సమస్యలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్తానని గంగాడి కృష్ణారెడ్డి చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమ్మికుంట రైల్వే స్టేషన్ ప్రయాణికుల, సరుకు రవాణా రాకపోకులకు ఎంతో కీలకమైందన్నారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉదన్నారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



జమ్మికుంట రైల్వే స్టేషన్ ను మరింత అభివృద్ధి చేయించాలనే లక్ష్యంతో ఉన్నారని తెలిపారు. ఆదిశగా జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ రైల్వే స్టేషన్‌లో భాగంగా ఆధునికరించ దానికి తగిన కృషి చేస్తున్నారని తెలిపారు. జమ్మికుంట ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే విషయంలో రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కొత్తపల్లి వరకు పొడిగింపు, లిఫ్ట్ సౌకర్యం, హై లెవెల్ ప్లాట్ ఫామ్ నిర్మాణం ముఖ్యమైన పలు రైళ్లు జమ్మికుంట రైల్వేస్టేషన్లో హాల్టింగ్ అయ్యే విధంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చర్యలు తీసుకున్నారని వివరించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపత్ రావు, హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, కమలాపూర్ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, రమా రెడ్డి, రాజేష్ ఠాకూర్, పల్లపు రవి, కైలాస కోటి గణేష్, ఎడులాపురం అశోక్, బచ్చు శివన్న, మోతె స్వామి, కొండ్ర నగేష్, యాంసాని సమ్మయ్య, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, నిరుపరాణి, కేస స్వరూప, బల్బుకూరి రాజేష్, ఉడుగుల రవి, కొమ్ము అశోక్ పాల్గొన్నారు.

## సోలార్ సిసి కెమెరా అందజేసిన ప్రశాంత్ పటేల్

**సూర్య వీణవంక**



వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్ వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి కోరిక మేరకు సోమవారం సోలార్ సిసి కెమెరాను అందజేశారు. అనంతరం మద్దుల ప్రశాంత్ పటేల్ మాట్లాడుతూ నేర పరిశోధన విభాగంలో ప్రముఖ పాత్ర వహించేవి సిసి కెమెరాలు అని, గ్రామ గ్రామాన అనుకోని ప్రమాదాలు, దొంగతనాలు, కొట్లాటలు, యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, ప్రమాదాలను ఎప్పటికప్పుడు నివారించేందుకు, దొంగలను పట్టుకునేందుకు, నిఘా నేత్రాలు, ప్రజలకు రక్షణ కవచాలుగా పనిచేస్తూ, ప్రముఖ పాత్ర వహిస్తాయని, పోలీసులకు నిఘా నేత్రాలు నేర పరిశోధనలో సహకరిస్తాయని, అప్పుడే బాధితులకు తక్షణ న్యాయం చేకురుతుందన్నారు. సోలార్ సిసి కెమెరా అందజేసిన మద్దుల ప్రశాంత్ పటేల్‌కు ఎస్ఐ ఆవుల తిరుపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దుల ప్రశాంత్ పటేల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

**సూర్య కొత్తపల్లి**



బిజెపితోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ బిజెపి జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల గెలుపుకు ప్రజలు కృషి చేయాలని బిజెపితోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండల సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్ రోడ్డుకు సుడా నిధులతో సిసి రోడ్ నిర్మాణం కొరకు వినతి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లో బీసీ స్టడీ సర్కిల్‌కు వెళ్లే రహదారి మట్టి రోడ్డుగా ఉండ డంతో విద్యార్థులు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్న వినతిని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి నేతృత్వంలో సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి సమర్పించారు. వినతి మేరకు నరేందర్ రెడ్డి తక్షణమే స్పందించి సుడా నిధులతో సీసీ రోడ్ నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. స్టడీ సర్కిల్‌కు స్వయంగా వచ్చి సమస్యలను పరిష్కరిస్తానని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగు ల కనకయ్య గౌడ్, బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు బియ్యని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన చేపల వేట

**సూర్య గంగాధర**

వరద కాలువలో చేపల వేటకు వెళ్లి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం రామడుగు మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఇర్ఫాన్ తండ్రి అంజాద్ అలీ వయస్సు 28 సంవత్సరాలు అనే వ్యక్తి ఆదివారం గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామ శివారులో ఉన్న వరద కాలువలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి కాలువలో పడగా ఈత రాకపోవడం వలన నీటిలో మునిగి చనిపోవడం జరిగిందన్నారు. మృతుని సోదరుడు ఇమ్రాన్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బీ వంశీ క్రిష్ణ తెలిపారు.

## భగతనగర్ అంజనాద్రిలో గౌరీపూజ, గోరింటాకు ఉత్సాహం

**సూర్య కరీంనగర్**



భగతనగర్ అంజనాద్రి కాలనీలో ఆషాఢమాసం సందర్భంగా ఘనంగా సంబరాలు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలందరూ సాంప్రదాయబద్ధంగా గోరింటాకు, గౌరీపూజలు ఆచరించారు. అనంతరం కాలనీ వాసులందరూ కలిసి సామూహిక వనభోజనాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మికత, సామాజికతను పంచుకున్నారు.సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతిబింబంగా ఏర్పడిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కుటుంబాలూ, చిన్నాపెద్దలూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిల్ల పంపిణీ

**సూర్య కొత్తపల్లి/కరీంనగర్ రూరల్**



కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కరీంనగర్ ఎంపీ కేంద్రం మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా ఇటీవల ప్రకటించిన విధంగా ఎంపిక చేసిన విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగునూర్ గ్రామంలో మొత్తం 72 మంది విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాసుల రవీందర్ ఎంపీడీవో సంజీవరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడిశెట్టి సంతోష్ కుమార్, పాఠశాల ఇంచార్జ్ తిరుపతి రావు, గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన వారిపై కఠిన చర్యలు

**సూర్య హుజూరాబాద్**



మత్తు పదార్థాలు అమ్మిన వారిపై, సేవించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హుజూరాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని అనుమానిత ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్‌తో కలిసి ఆయన తనిఖీలు నిర్వహించారు. హుజూరాబాద్ పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో గత కొద్ది రోజులుగా గంజాయి, మత్తు పదార్థాలు సేవిస్తున్నారని, అమ్ముతున్నారని అనుమానంతో రద్దీ ఉండే ప్రదేశాలలో కరీంనగర్ స్పెషల్ టీంతో అనుమానిత ప్రదేశాలను, బస్టాండ్, కొన్ని సూపర్ మార్కెట్లను, అనుమానిత ప్రాంతాలను తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మానుష ప్రాంతాలలో ఎవరైనా మత్తు పదార్థాలు, గంజాయి లాంటి వాటిని సేవిస్తే వారి సమాచారాన్ని పోలీస్ వారికి ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ తనిఖీలలో ఇన్స్పెక్టర్ ఎస్ఐ రాధా కిషన్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్తీ మాఫియాను వెంటనే అరికట్టాలి

**- సర్వాయి పాపన్న మోపు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్ గౌడ్**

**సూర్య గన్నేరువరం**



గీతా కార్మికుల్లో అలజడి సృష్టిస్తున్న కల్తీ మాఫియా హైదరాబాద్ ప్రాంతంలో కల్తీ మాఫియా ఆందోళన చెందుతున్న గీతా కార్మికులు కల్తీ మాఫియా వెంటనే అరికట్టాలి అని సర్వాయి పాపన్న మోపు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో గీతా కార్మికులు ఆందోళన చెందుతున్న కార్మికులు కల్తీ కల్లును వెంటనే అరికట్టాలి, సిండికేట్ దందాలు కాంగ్రెస్ కనుసన్నల్లో కల్తీ కల్లు వెంటనే ఎక్సైజ్ అధికారులు మూసివేయాలి చర్య తీసుకోవాలి. గీతా కార్మిక కుటుంబాలకు కల్తీ కల్లు వల్ల పెనుభారంగా ఏర్పడింది తాటి చెట్టు నుండి వచ్చే నీరను గీతా కార్మికులు వారి గ్రామంలో అమ్మడం జరుగుతుంది కానీ వివిధ సోషల్ మీడియాలో వార్తల్లో కల్లు గురించి చెడుగా మాట్లాడడం ద్వారా ఉంది వెంటనే అరికట్టాలన కల్తీ కల్లును వ్యక్తిగత లైసెన్సులు ఇవ్వడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరికట్టాలని గీతా కార్మిక కుటుంబాలకు పెనుభారంగా ఉందని సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# సాగు...తున్న.....వర్షాకాలం






## - పొలాలకు "అందని" సాగునీరు
## - వర్షకాలమా! ఎండకాలమా?

**సూర్య, సెంటినరీ కాలనీ**

వర్షకాలం సాగు....తుంది. వర్షాకాలం రైతులకు ముచ్చెమటలు పట్టిస్తుంది. వర్షకాలంలో సాగుకు నీరు కరువైయింది. ఇప్పటికే ఈ ప్రాంతంలో గోదావరి నదిలో నీరు లేకపోవడంతో భూగర్భజలాలు ఆట్టడుకుపోయాయి. ఇప్పటి వరకు భారీ వర్షాలు లేకపోవడంతో పాటు మూడు రోజులుగా ఎండాకాలం మాదిరి ఎండలు కొడుతున్నాయి. బోర్లు సరిగ్గా పోయడం లేదు. చెరువులు, కుంటలలో నీరు లేదు. శ్రీరాంసాగర్ లో నీటి మట్టం లేక నీరు వదలడం లేదు. దీంతో రైతులకు ఏమి పాలుపోవడం లేదు. కాలం వెనుకకు పోవడంతో వరినాట్లు ఇంకా కాకపోవడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.

# పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత

## - గత పదేళ్లలో బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదు
## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..సోమవారం వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ మండలం పరిధిలోని 9 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, అర్హులైన 44 మందికి 14 లక్షల 20 వేల విలువ గల, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్, పట్టణ పరిధిలోని 10 లక్షల 72 వేల విలువ గల 32 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ లబ్దిదారులకు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన కానీ ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక్క పథకాన్ని కూడ



రద్దు చేయకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాల్లో పది రేషన్ కార్డులు కూడ ఇవ్వలేదన్నారు. తెలంగాణా వ్యాప్తంగా రేషన్ కార్డులు లేని వారికి కార్డులు ఇస్తూ వెంటనే 6 కిలోల సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు,27 లక్షల 83 వేల అదనపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు. నిరుపేదలకు పక్క ఇంటి నిర్మాణం కోసం వారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని అమలు చేసేందుకు పంచాయతీ రాజ్ చట్టం–2018కి సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనుల వేగవంతానికి ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో సందర్శించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో పలు ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు వంటి అభివృద్ధి పనులపై ఎంపిడివోలు క్షేత్రస్థాయిలో సందర్శించి త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వివిధ పథకాల ద్వారా మంజూరైన నిధులతో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని అన్నారు. పాఠశాలలు, ప్రభుత్వ భవనాల్లో మౌలిక వసతుల కల్పన, కిచెన్ షెడ్ టాయిలెట్, ప్రహరీ గోడ వంటివి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రతి పనినీ పర్యవేక్షించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న పలు ప్రభుత్వ భవనాలు కమ్యూనిటీ హాళ్లలో మరమ్మతులు చేపడుతున్నామని, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లా సంక్షేమ అధికారి ఈ పనులను పర్యవేక్షిస్తూ త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. పెండింగ్ కోర్టు కేసులపై దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు కౌంటర్ దాఖలు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కోసం వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని అర్హులైన లబ్ధిదారులు ఉంటే తదుపరి జాబితాలో చోటు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు పట్ల రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ప్రైవేట్ అంబులెన్స్ లను ప్రభుత్వ ఆసుపత్రులకు అతి సమీపంలో నిలుపుతున్నారని, ఈ విధానాన్ని కట్టడి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, ఏవో సుధాకర్ పాల్గొన్నారు.

### - ప్రజావాణికి 339 దరఖాస్తులు

"ప్రజావాణి"లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 339 అర్జీలు రాగా పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

# వేములవాడలో కూల్చివేత పనుల పరిశీలన

## - గోశాల పరిసరాలు నిత్యం శుభ్రంగా ఉండాలి
## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, వేములవాడ**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో నిర్మాణాల కూల్చివేత పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. తిప్పాపూర్ ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న పలు నిర్మాణాలను అధికారులు సోమవారం ఉదయం కూల్చి వేయిస్తుండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. రోడ్డు నిర్మాణంతో భక్తులు, ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు.

### - గోశాలలో ఆకస్మిక తనిఖీ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాలలోని జీవాలు, ఆవరణను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. గోశాల ఆవరణను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఇటీవల నియమించిన సిబ్బందికి డ్రెస్ కోడ్ వారి పేర్లతో ఉండాలని సూచించారు. జీవాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. తిప్పాపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో అన్ని పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు.కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన ఆర్. తిరుపతి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ శివారులో ఉన్న చిన్న కుంట చెరువు శిఖం భూమి కొందరు గ్రామస్తులు కబ్జా చేసి వారి పేరు నమోదు చేసుకొని అక్రమంగా అమ్ముకుంటున్నారని, పందిళ్ళ శిఖం భూమి పరిశీలించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కాల్వ శ్రీరాంపూర్ కు రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాలకుర్తి మండలం బామ్లా నాయక్ తండ గ్రామం మాజీ సర్పంచ్ %d% గ్రామస్తులు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్దిదారుల జాబితా విడుదల చేయలేదని, గ్రామానికి సంబంధించిన అర్హుల జాబితా విడుదల చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం కందునూరిపల్లి గ్రామానికి చెందిన జి. సదయ్య తాను దివ్యాంగుడినని తనకు గతంలో అంత్యోదయ బియ్యం కార్డు ఉండేదని 30 కోట్ల బియ్యం వచ్చేదని ప్రస్తుతం రావడం లేదని, తనకు 30 కేజీల అంజి ఉదయ కార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పదేళ్ల నిరీక్షణకు తెర

## - కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ షురూ!
## - జిల్లాలో 78,179 కుటుంబాలకు ప్రయోజనం
## - మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**సూర్య కరీంనగర్**

పదేళ్ల నుంచి ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కొత్త రేషణ్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రారంభించడం ద్వారా రాష్ట్రంలో కార్డుల జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన పత్రికా ప్రకటన జారీ చేశారు.

**- జిల్లాలో కొత్తగా 78,179 రేషన్ కార్డులు :**

రాష్ట్రంలో కొత్తగా 5.61 లక్షల రేషన్ కార్డులు జారీ కానుండగా, కరీంనగర్ జిల్లాలో 78,179 తెల్ల రేషన్ కార్డులు పంపిణీ కానున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. జిల్లాలోని 16 మండలాల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఒకటవ దశలో 38282 మంది, రెండో దశలో 47,120 మందిని కలుపుకొని మొత్తం 78,179 రేషన్ కార్డులు పంపిణి కానున్నాయని ఆయన చెప్పారు.

ఇక మండలాల వారీగా చూస్తే మానకొండూర్ మండలంలో 5113 కొత్త రేషన్ కార్డులు, తిమ్మాపూర్ మండలంలో 3,366 , శంకరపట్నం మండలంలో 3,256 కార్డులు, గన్నేరువరం మండలంలో 1,520, కరీనగర్ కార్పొరేషన్ పరిధిలో 18,484, కరీంనగర్ మండలంలో 4,381, కొత్తపల్లి మండలంలో 5,079, రామడుగు మండలంలో 4,315 , సైదాపూర్ మండలంలో 3,098, హుజూరాబాద్ మండలంలో 6,031, జమ్మికుంట మండలంలో 5,060, ఇల్లందకుంట మండలంలో 2,374, వీణవంక మండలంలో 3929, చొప్పదండి మండలంలో 3,842, చిగురుమామిడి మండలంలో 3,172, గంగాధర మండలంలో 5,159 కొత్త కార్డులు జారీ కానున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు.

ఇక నుంచి పాత వారితోపాటు కొత్త రేషన్ కార్డు దారులు కూడా చౌకధరల దుకాణాల నుంచి సన్న బియ్యం పొందుతారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులపై నాణ్యత కలిగిన సన్నబియ్యం ఇస్తున్న మాదిరిగా దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇవ్వడం లేదని ఆయన స్పష్టం చేశారు. కార్డుల జారీ ప్రకియ నిరంతర కొనసాగుతున్నందున ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

## మన ఊరు మన బడి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులకు రావలసిన బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని లేకుంటే భవిష్యత్ లో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని కాంట్రాక్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు దర్శనాల శంకరయ్య తెలిపారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పలు పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటికి ప్రభుత్వం విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హాయంలో చేసిన పనులకు తమకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు.ప్రభుత్వాలు మారినంత మాత్రాన కాంట్రాక్టు,స్కూలు మారవని అన్నారు.రెండు సంవత్సరాలు నుండి రావలసిన పెండింగ్ బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి చిన్నపాటి కాంట్రాక్టర్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని లేకపోతే రానున్న రోజుల్లో హైదరాబాద్ ఇందిరాపార్క్ వేదికగా రిలే నిరాహార దీక్షలు చేపడతామని శంకరయ్య హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో కాంట్రాక్టర్లు మల్లేశం గౌడ్, లక్కం ప్రభాకర్,నారాయణరెడ్డి,సాయి గౌడ్, దేవరాజు,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి బాటిల్లే...వృద్ధురాలి చేతికి ఊతం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తా లో రాంనగర్ బస్టాండ్ లో ఉంటున్న వృద్ధురాలు గురువవ్వ (80)కు త్రాగునీటి బాటిల్లే...చేతికి ఊతంగా నిలుస్తున్నాయి. ఎదురుగా ఉన్న రఘుపతి హోటల్ నుంచి త్రాగునీరు బాట ిళ్లలో తెచ్చుకుంటూ వాటినే ఊతంగా పట్టుకొని పెద్దపల్లి-మంథని ఆర్ అండ్ బి రోడ్డు దాటుతుండగా సూర్య ఫోటో క్లిక్ మనిపించింది.

**- పివీరావు, సూర్య, సెంటినరీ కాలనీ**

## హుజురాబాద్ లో 44 కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారం 44 కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగినట్లు హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎన్. నారాయణ రెడ్డి లు తెలిపారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరం జరిగింది. ఈ శస్త్ర చికిత్స శిబిరంకు చెల్పూర్ పి.హెచ్.సి పరిధిలోని హుజురాబాద్, శంకరపట్నం, జమ్మికుంట తదితర మండలాల నుండి వచ్చారు. ఈ శిబిరంలో 10 మందికి ట్యూబెక్టమి ఆపరేషన్లు, 34 మందికి వేసెక్టమి ఆపరేషన్లు జరిగినట్లు వారు తెలిపారు. ఆపరేషన్లను డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ స్వరూప రాణి లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ మధుకర్, సిబ్బంది సత్యం, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ లో గ్రీన్ డే వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

విద్యార్థులలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన, స్థిరత్వాన్ని పెంపొందించడానికి పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికతన్ లో సోమవారం గ్రీన్ డే ని నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు ఆకుపచ్చ వస్త్రధారులో పాల్గొని పర్యావరణ ప్రాధాన్యాన్ని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరు పచ్చదనాలు పెంపొందించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. చెట్ల పంపకం, పర్యావరణ పరిరక్షణ కోసం చేయవలసిన కార్యక్రమాలు, పచ్చని భవిష్యత్తును ప్రోత్సహించడం కోసం విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మెగా ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**- నిరుపేదలకు కంటి వెలుగునిస్తున్న శ్రీ వైద్య ఫౌండేషన్**

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలో దికొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారంతో గ్రామస్తులకు షుగర్,బీపీ రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేశారు. కరీంనగర్ సన్ రైస్ ఆసుపత్రి వైద్య సిబ్బంది గ్రామస్తులకు ఉచితంగా గుండె పరీక్షలు,మంథని లోని పటేల్ ఐ కేర్ ఆస్పత్రి వారు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని తెలిపారు.నిరుపేద ప్రజల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న,శ్రీ వైద్య ఫౌండేషన్, సన్ రైస్ ఆసుపత్రి యాజ మాన్యానికి దికొండ లక్ష్మణ్,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్,దికొండ లక్ష్మణ్,సన్ రైస్ ఆసుపత్రి,మార్కెటింగ్ మేనేజర్ రాజేందర్ మార్కెటింగ్,ఎక్యూటివ్ తిరుపతి, డాక్టర్ వెంకటేష్,ఆసుపత్రి మార్కెటింగ్ కో ఆర్డినేటర్స్ సతీష్,ఫార్మసిస్ట్ నర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**సూర్య ధర్మారం**



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్ కు చెందిన పస్తం చంద్రయ్య అను వ్యక్తి ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయినాడు.ధర్మారంలోని తన చెల్లెలు ఇంటి కి వచ్చినాడు.తేది ఆదివారం రోజున రాత్రి ప్రాంతంలో చంద్రయ్య ఇంటి ముందు గల మర్రి చెట్టు దగ్గర కరెంటు పోల్ కి గల వైర్ ఒకటి చెట్టు కు తాకి ఉండగా దాన్ని పక్కకు జరుపుదాము అని పట్టుకోగా షాక్ తగిలి చనిపోయాడు. అతని కొడుకు అయినా పస్తం నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## సెంటినరీ కాలనీ లో నాలుగు బస్ షెల్టర్ల నిర్మాణానికి రూ.6.64 లక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ లో నాలుగు బస్ షెల్టర్ల నిర్మాణానికి రూ.6.64 లక్షల నిధులు కేటాయించింది. ఈ మేరకు టెండర్లు పూర్తి అయ్యాయి. ఈ టెండర్లను కాంట్రాక్టర్ కాటం సత్యం దక్కించుకున్నారు. ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు ఆధ్వర్యంలో టెండర్లు పూర్తి అయ్యాయి. సెంటినరీ కాలనీ లోని మార్కెట్ చౌరస్తాలో గోదావరిఖని కి వెళ్లే రహదారి లో అంబేద్కర్ విగ్రహానికి ఇరువైపుల రెండు బస్ షెల్టర్లు, తెలంగాణ చౌరస్తా లో మంథని వెళ్లే రహదారి లో ఒకటి, పెద్దపల్లి వెళ్లే రహదారి లో ఒకటి నిర్మించనున్నట్లు సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ తెలిపారు. నెల రోజుల లోపు వీటి నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. బస్ షెల్టర్ల నిర్మాణంకు సహకరించిన సింగరేణి యాజమాన్యంకు ఏఐటియుసి డివిజన్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి, ఐఎన్టియుసి ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి లు తెలిపారు.




## చొప్పదండి ప్యాక్స్ కు బెస్ట్ సొసైటీ అవార్డు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి సహకార సంఘాన్ని బెస్ట్ పెర్ఫార్మింగ్ పాక్స్ అవార్డు నాబార్డ్ ప్రకటించింది.ఈ అవార్డ్ ను హైదరాబాద్ లో జరిగే నాబార్డ్ 44 వ వార్షికోత్సవం అవార్డు ల కార్యక్రమంలో వ్యవసాయ,సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా సొసైటీ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, కార్యదర్శి కళ్ళెం తిరుపతి రెడ్డి నేడు అందుకోనున్నారు. చొప్పదండి సొసైటీకి ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈవో సత్యనారాయణ రావు తెలిపారు. జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు సంఘ పాలకవర్గాన్ని సిబ్బందిని అభినందించారు. పాలకవర్గం సభ్యుల సహకారంతో రైతులకు అన్ని రకాల సేవలు అందించడం,రుణాల రికవరీ,సిబ్బంది చిత్తశుద్ధి తో ఈ స్థాయిలో నిలవడానికి ఎంతో కృషిచేస్తున్నారని మెచ్చుకున్నారు. సిబ్బందిని అభినందించారు.

# సంజయ్ అన్న సైకిల్ - విద్యార్థుల కలల వెహికిల్

## - చదువు బాటలో చక్రం తిప్పిన చైతన్య శిల్పి సంజయ్ కుమార్

**సూర్య దినపత్రికకు ప్రత్యేకం**

చదువు జీవితాన్ని మార్చే సాధనం.చదువుతో మొదలవ్వాల్సిన ఉదయం నడకతో మొదలయితే,అది ఉదయపు ఆకలిని మరిపిస్తుంది,పాటాలపై దృష్టిని చెడగొడుతుంది, శారీరకంగా అలసట పెంచుతుంది. చదివి ఏదైనా కావాలనుకున్న విద్యార్థికి ప్రతిరోజు గమ్యం చేరడమే సవాలుగా మారితే,ఆ విద్యార్థి కలలు ఆవిరై సమసిపోతాయి,మబ్బుల్లో కలిసిపోతాయి .బాధ,దుఃఖం,నిరాశ పాఠశాల గదుల కన్నా,ముందు ఉన్న దూరమనే భారత్వపు మౌనగదుల్లో నిలిచిపో తుంది.పల్లెల మధ్య బడులు దూరంగా ఉండటం కుటుంబాల ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండడం వల్ల విద్యార్థులు ప్రతిరోజు సాగించే నడక కేవలం ప్రయా ణం కాదు,అది ఓ పోరాటం,చదువుపై ఆరాటం,ఒ తపస్సు.ఈ నిశ్శబ్ద తపస్సును గమనించిన నాయకుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.వారు మాటల కన్నా ముందుగా సమస్యకు సమాధానంగా చదువుకై చక్రాలు తిప్పే కార్యక్రమాన్ని చేపట్టారు.20,000 వేల సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు.సంజయ్ కుమార్ గారి సైకిళ్ళ పంపిణీ ఒక సగటు తల్లి గుండె నిబడతకు సమాధానం.ఓ తండ్రి నిట్టూర్పుకు ఉపశమనం.ఓ విద్యార్థి అడుగులకు వేగమైన మార్గం.ఓ సమాజ బాధకు బలమైన ప్రతిస్పందన.బాలికలకు గౌరవంగా బడికి వెళ్లే మార్గం.రైతుకుమారుడికి చదువుపై నిలిచే విశ్వాసం.నడక తలపెట్టి ఏడ్చే చిన్నారులకు అది కన్నీటి ఉపశమనం.విద్యార్థి విద్యభ్యాసానికి వేగం,విశ్వాసం,విజయం.

మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండలంలో జెడ్ పి హెచ్ ఎస్ జంగపల్లి పాఠశాల ఊరికి మూడు కిలోమీటర్ల అవతల ఉండడం,సమీప గ్రామం మాదాపూర్ సైతం మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటం,సిరిసిల్ల నియోజకవర్గంలో జడ్పిహెచ్ఎస్ కోనరావుపేట పాఠశాలకు సమీప శివంగాలపల్లి మూడు కిలోమీటర్లు,ఎగ్లాస్ స్పూర్ ఐదు కిలోమీటర్లదూరంలో ఉండటం,హుజురాబాద్ నియోజకవర్గం లోని జడ్పీహెచ్ఎస్ వీణవంక ఉన్నత పాఠశాల సమీప గ్రామాలైన లక్ష్మక్కపల్లి, రామకృ ష్ణాపూర్,రెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి, కల్వల, నర్సింగా పూర్,వల్భాపూర్,కనపర్తి గ్రామాలు మూడు నుండి ఐదు కిలోమీటర్ల దూరం ఉండడంతో విద్యార్థుల రాకపోకలు ఇబ్బందిగా మారటం,ఇవి మచ్చుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే.ఇలా ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలంలో అనేక పాఠశాలల విద్యార్థులు కాలినడకన కిలోమీటర్ల మేర నడిచి రావడం ఇబ్బందికర విషయమే. విద్యార్థుల కాలినడక ఇక్కట్లను తొలగించేందుకై సంజయ్ కుమార్ చేసిన చిరు ఆలోచనే సైకిళ్ల పంపిణీకి అంకురార్పణ చేసింది. పాఠశాలకు దూరంగా నివసించే విద్యార్థులు పదివేల అడుగుల ప్రయాణం ఒత్తిడి కాకపోవచ్చు,కానీ ఒక చిన్న సైకిల్ వారికి సమయం,శక్తి, సౌలభ్యం,సంబరం అందించగలవన్న సానుకూల దృక్పథం సైకిళ్ళ పంపిణీ వెనక దాగుంది.ఇవాళ పిల్లలు సైకిల్ తొక్కుతూ బడికి వెళ్లాలి రేపు ఈ దేశాన్ని ముందుకు తీసుకెళ్లే నాయకుల ుగా ఎదగాలి అన్న సంజయ్ గారి మాటల వెనక భవిష్యత్ దూరదృష్టి దాగుంది.పదేళ్ల పసివాడి నవ్వులో ప్రపంచమంత మసివాడని నిష్కల్మష సంతోషం చూడాలన్న తాత్వికత దాగుంది. సంజయ్ కుమార్ పొలిటిషన్ అయినప్పటికీ తాను చేసిన పనిలో పొలి టిక్స్ లేదు,ఓ పరమార్థం ఉంది.విద్యార్థుల నడక ప్రయాణాన్ని చక్రాలపై ఎక్కించడం ద్వారా విద్యకు వేగం,సమయానికి విలువ, భవిష్యత్తుకు బాట ఇవ్వాలన్న సంకల్పం దాగుంది.సైకిల్ అనే పదం చక్రాలపై నడిచే ఒక వాహనమే కావచ్చు,కానీ సంజయ్ కుమార్ చేతిలో విద్యార్థుల పాలిట అదొక సుదర్శన చక్రం.

సంజయ్ కుమార్ చేసింది దానం కాదు,సమాజానికి చూపిన సరికొత్త దిశ.బహుమానం కాదు భరోసా,సహాయం కాదు సంకల్పం.వాహనం కాదు విజ్ఞానం పొందే మార్గం.ఓ నాయకుడి ప్రచారం కాదు పాఠశాలకు పోయే చిన్నారి ప్రయాణం.ఓ ప్రయత్నం కాదు సామాజిక ప్రేరణ.ఇచ్చినది చక్రాలు కాదు చదువుకి చైతన్య రథం.సైకిళ్ల పంపిణీ ఓ నాయకుడి సమర్థత,ఓ తండ్రి మనసు,ఓ తల్లి నిట్టూర్పు,ఓ గురువు ఆశ,ఓ స్నేహితుడి సమర్పణ.ఒక సామాజిక నిబద్ధత.చదువు వైపు ముందడుగు వేయించేందుకు చైతన్య ప్రేరణ.ఎవరికి వెనుకంజ కాదనే సమానత్వపు సందేశం.



విద్యాహక్కు అందరికీ అందాలన్నా,డ్రాపౌట్స్ తగ్గాలన్నా,హాజరు శాతం పెరగాలన్న,మార్గం దగ్గర చేయాలి.బడి ఉందంటే గది ఉండటం కాదు, అందుబాటులో ఉండే మార్గం.చదువు అందరికీ హక్కే అజయినా దారులు అందరికీ లేవు.గమ్యం అందరికీ ఒక్కటే అయినా అందరికీ చక్రాలు లేవు. చదువు కోవాలన్న ఆశ ఉంది సాధించాలనే ఆశయం ఉంది కానీ మార్గమే దూరంగా ఉంది. అందుకే పాఠశాలలు దూరంగా ఉన్నప్పుడు విద్యార్థుల ఆశలకు దగ్గరగా ఉండే సంజయ్ కుమార్ లాంటి నాయకులు అవస రం.సైకిళ్ల పంపిణీ అవసరం ఆవశ్యకతను పాఠ్య పుస్తకాలలో కాకుండా విద్యార్థుల అడుగుల కష్టాల్లో చూసిన నాయకుడు,సామాన్య విద్యార్థి ప్రయాణాన్ని సైకిల్ ద్వారా సులభతరం చేసిన విద్యారథ వీరుడు బండి సంజయ్ కుమార్.చదువు కోసం విద్యార్థుల అడుగులకు చక్రాలద్దిన నిబద్ధతగల నాయకుని ఔదార్యానికి సమాజం సగర్వంగా నిలబడి సలాం చేస్తుంది



**- ముల్కల కుమార్**





# బీసీలను చైతన్య పరిచేల బహుజనగణమన

## - హైకోర్టు చివాట్లతోనే స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**



జూలూరు గౌరీశంకర్ రచించిన బహుజనగణమన పుస్తకం బీసీలను చైతన్య పరిచేల ఉందని మంథని మాజీఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. జూలూరు గౌరీశంకర్ రచించిన బహుజనగణమన అనే పుస్తకాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంథని పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు ఫూలే విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం యువకులు కంప్యూటర్ యుగంలో జీవిస్తున్నారని భారత దేశం మౌళిక సిద్ధాంతాలు కూడ తెలియకుండా కేవలం చదువు, ఉద్యోగం కోసం మాత్రమే తాపత్రేయ పడుతున్నారన్నారు. దీన్ని వల్ల దేశంలో కులాలు, మతాలు ఏ విధంగా నడుస్తున్నాయో తెలియకుండా పోతున్నదని దీనిని అసరా చేసుకునే కొంత మంది మోసం చేసిన వాళ్లే మోసం చేయడడానికి సిద్ధంగా ఉంటున్నారన్నారు. దీనికి నిలువెత్తు నిదర్శనమే మంథని నియోజకవర్గమేనన్నారు.నేటి సమాజం లో బీసీ పరిస్థితులు, దక్కాల్సిన గౌరవం, చట్ట సభలో వారి వాటా వంటి వాటిపై బీసీలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించే విధంగా గౌరీ శంకర్ బహుజనగణమన అనే అద్భుతమైన పుస్తకాన్ని రచించారన్నారు. ఈ పుస్తకంలో చట్ట సభలకు పెద్ద కులాలు,బహిరంగ సభలకు బీసీ కులాలు,ఇంకా ఇది చెల్లదు..గాక చెల్లదు..అనే గొప్ప విషయాలను పొందుపం చ్చారన్నారు. బీసీ కమీషన్ మెంబర్గా, కవిగా, రచయితగా బహుజనుల కోసం అనేక విధాలుగా కృషి చేస్తున్నటువంటి గొప్ప వ్యక్తి జూలురు గౌరీ శంకర్ అని పుట్ట మధూకర్ కొనియాడారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టి బీసీలను చైతన్య వంతులను చేసేందుకు పుస్తకాన్ని రచించిన గౌరీశంకర్ బహుజనగణమన పుస్తకాన్ని ప్రతీ ఒక్కరు చదవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించక పోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హైకోర్టు చివాట్లు పెట్టడం వల్లనే హడావుడిగా ఎన్నికలను నిర్వహిం చేందుకు సిద్ధం అవుతుందని అన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం జీవోలు, ఆర్డినెన్స్ ల పేరుతో మోసం చేసేందుకు సిద్ధంగా ఉంద న్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో నడుస్తున్న తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో మళ్లీ అవలీలగా మోసం చేసేందుకు సిద్ధమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఎంబీసీ, మున్నూరు కాపు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలవుతున్నా వాటి గురించే పట్టించుకోవడం లేదని విమర్శించారు ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# అక్కసుతోనే బిఆర్ఎస్ అనుచిత ఆరోపణలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి. ప్రణవ్ బాబు పై అక్కసుతోనే బిఆర్ఎస్ నేతలు అనుచిత ఆరోపణలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు సందమల్ల నరేష్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదన్న బాధతో, కోపంతో జమ్మికుంటకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మొలుగు దిలిప్ ప్రణవ్ బాబు పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ప్రణవ్ బాబు పై దిలీప్ నోరు అదుపులో పెట్టుకోవాలని, స్థాయిని మరిచి మాట్లాడరాదని అన్నారు. తన చెల్లెలు కౌన్సిలర్ పదవిని అడ్డం పెట్టుకొని అక్రమ దందాలు చేసే దిలిప్ కు ప్రణవ్ బాబు గురించి మాట్లాడే స్థాయి లేదని, పాడి కౌశిక్ రెడ్డి బిజెపి నాయకులతో టచ్ లో ఉన్నారని, ఇందులో ఎలాంటి సందేహం లేదని, త్వరలోనే కౌశిక్ రెడ్డి బిజెపిలో చేరడం ఖాయమని, ప్రణవ్ బాబు మాట్లాడటంలో తప్పేముందని అన్నారు. ప్రణవ్ బాబు చరిత్ర, కౌశిక్ రెడ్డి చరిత్ర ఈ ప్రాంత ప్రజలందరికి తెలుసు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుబాసి బాబు, సందమల్ల బాబు, బత్తిని రవిందర్ గౌడ్, బండ నవీన్, కెఆర్ బిక్షపతి, ముక్క రవితేజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలి

**- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

**సూర్యమల్యాల**



స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు. సోమవారం మండలంలోని ముత్యంపేట గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల లో కేసీఆర్ పాలనలో రైతులకు 11 సార్లు రైతుబంధు దాదాపుగా 70 వేల కోట్ల రూపాయలు రైతు బీమా ఉచిత 20 గంటల విద్యుత్తు సకాలంలో ఎరువులు విత్తనాలు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ఆసరా పెన్షన్లు 200 నుంచి 2016కు పెంచి ఇవ్వడం జరిగిందని తెలిపారుగత పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వంలో అనేక గ్రామపంచాయతీలు అభివృద్ధిలో పథంలో నడిపించిన ఘనత కెసిఆర్ అని అన్నారు రాబోయే స్థానిక ఎలక్షన్లలో రిజర్వేషన్లు ఏది వచ్చిన టికెట్లు ఎవరికి వచ్చిన బి ఆర్ఎస్ పార్టీ అన్నికి స్థానాలు గెలిచే విధంగా అందరూ కష్టపడి పనిచేయాలని సూచించారుఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేయిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన విషయాల కూడా ప్రజల వద్దకు వెళ్లి వివరించాలి అని తెలిపారు ఈ విధంగా ప్రతి గ్రామపంచాయతీ ఎంపీటీసీ పరిధిలో స్థానిక నాయకులు అందరూ కష్టపడి పనిచేసి తిరిగి గ్రామ స్థాయిలో వార్డ్ మెంబర్ నుంచి మండల స్థాయిలో ఎంపీపీ వరకు జిల్లా స్థాయిలో జడ్పీ చైర్మన్ వరకు అన్నీ స్థానాలను బి ఆర్ఎస్ పార్టీ నాయకులు గెలిచే విధంగాపనిచేయాలని కోరారు ఈకార్యక్రమంలో ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ లు సాగర్ రావు మధుసూదన్ రావు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు జనగం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ తైదల శ్రీలత మాజీ ఉప సర్పంచ్ త్రినాథ్ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం మల్లేశం ఎడపల్లి అశోక్ మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు అజారుద్దీన్ బి ఆర్ఎస్ నాయకులు బద్దం రామచంద్రారెడ్డి గారు కాటి పల్లి స్వామిమిరెడ్డి సంత మోహన్ రెడ్డి దుమ్ము పోశయ్య బుర్ర అంజయ్య బలే సంజీవ్ కొంక నరశయ్య డిష్ మల్లేశం పంజాల మల్లేశం పంజాల శ్రీనివాస్ కొండగట్టు యూత్ మెంబర్స్ ధశరథం దొంతరవేని శేఖర్ చంద్ అరుణ్ జోగినిపెల్లి శ్రీనివాస్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెంటినరీ కాలనీ ఎస్ బి ఐ అధికారుల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**





సెంటినరీ కాలనీ స్టేట్ బ్యాంక్ నందు పనిచేస్తున్న ఫీల్డ్ ఆఫీసర్ గుగులోతు భరత్ ప్రమోషన్ పై గోదావరిఖని లక్ష్మీ నగర్ బ్రాంచ్ కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. గత పది రోజుల క్రితమే ఎస్ బిఐ సెంటినరీ కాలనీ శాఖ బ్రాంచ్ మేనేజర్ కొక్కుల రవీందర్ మంచిర్యాల బ్రాంచ్ కి ట్రాన్స్ఫర్ అయ్యారు. లోన్లు, డిపాజిట్లు గత మూడు సంవత్సరాల నుండి డబుల్ అయ్యాయని వాటికోసం నిరంతరం శ్రమ చేసి 2024-25 సంవత్సరానికి గాను తెలంగాణలోని టాప్ 30 బ్రాంచ్ లలో సెంటినరీ కాలనీ బ్రాంచిని ఉండేవిధంగా కృషిచేసిన బ్రాంచ్ మేనేజర్ కొక్కుల రవీంద్ర, ఫీల్డ్ ఆఫీసర్ గుగులోత్ భరత్ లను సిబ్బంది అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొనడం జరిగింది.

# దాడిలో గాయపడ్డ బాధితులను పరామర్శించిన ఎంపి వంశీకృష్ణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణంలోని తెనువాడలో ఆదివారం జరిగిన పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవంలో చోటుచేసుకున్న ఓ దురదృష్టకర సంఘటనపై పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సోమవారం తక్షణమే స్పందించిన ఎంపీ వంశీకృష్ణ, బాధితుడు గంగుల సంతోష్, కుటుంబ సభ్యులను పట్టణంలోని వారి నివాసంలో పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఘటన జరిగిన తీరును, దాని పర్యవసానాలను బాధితుడి కుటుంబ సభ్యులు ఎంపీ వంశీకృష్ణకు వివరించారు.బోనాల మహోత్సవం వంటి పవిత్రమైన వాతావరణంలో ఇలాంటి అవాంఛనీయ ఘటన చోటు చేసుకోవడం పట్ల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వారి వివరాలను ఓపికగా విన్న ఎంపీ వంశీకృష్ణ, ఈ సంఘటనపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తాను పోలీస్ కమిషనర్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు.బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలకు సంబంధిత అధికారులను సంప్రదించి చర్చిస్తానని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, ప్రస్తుత పరిస్థితిని చక్కదిద్దడానికి, ఇరుపక్షాల మధ్య సామరస్యాన్ని నెలకొల్పడానికి స్థానిక శాసన సభ్యుడు విజయ రమణారావుతో మాట్లాడి ఓ సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీ వంశీకృష్ణ వెల్లడించారు. ఈ సమావేశం ద్వారా ఇరువర్గాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించి, శాంతియుత పరిష్కారాన్ని కనుగొనడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ పరంగా తాము అంతా ఐక్యంగా ఉంటామని స్పష్టం చేస్తూ,ఇరుపక్షాల కార్యకర్తలు సంయమనం పాటించాలని,దాడులకు పాల్పడకుండా సమన్వయం వహించాలని ఎంపీ వంశీకృష్ణ సూచించారు. ఇలాంటి ఘటనలు ప్రజా జీవనం పై,శాంతి భద్రతలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఆయన గుర్తు చేశారు. పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం వంటి పండుగలు భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాల్సినవని, అవాంఛనీయ ఘటనలకు తావు ఇవ్వరాదని ఎంపీ వంశీకృష్ణ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ఘటనపై త్వరలోనే తగిన చర్యలు తీసుకొని, బాధితులకు న్యాయం చేకూరుస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

# ఏకపక్ష నిర్ణయాలతో ఇబ్బందులు

**-డిటిఎఫ్**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండలంలో ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో మండల విద్యాధికారి ఏకపక్ష నిర్ణయంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అతనిపై చర్య తీసుకోవాలని హుజురాబాద్ మండల డిటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. వారు సోమవారం మాట్లాడుతూ... ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల నుండి ఉపాధ్యాయులను వేరే పాఠశాలలో సర్దుబాటు చేయడం, తక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల నుండి ఉపాధ్యాయులను తీయకపోవడం, సీనియారిటిని పరిగణనలోకి తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్ష నిర్ణయంతో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సరికాదని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా సీనియార్టీ ప్రాతిపదికన ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ఉత్తర్వులు లేకుండా ఎంఈవో కార్యాలయంలో ఎస్ఏ గణితం ఉపాధ్యాయుని తో పని చేయించుకు ంటున్నారని, ఈ విషయంపై ఎంఈఓ పొంతనలేని సమాధానం చెబుతూ విషయాన్ని దాట వేస్తున్నారని అన్నారు. ఏమి చేస్తున్న ఏకపక్ష నిర్ణయాలపై అధికారులు విచారణ జరిపి చర్య తీసుకోవాలని డిటిఎఫ్ హుజురాబాద్ జోన్ కన్వీనర్ శ్రీరామ్ చక్రధర్, మండల శాఖ అధ్యక్షులు బండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బేతి తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు కనకం వెంకటస్వామి, జిల్లా కౌన్సిలర్ అల్లి శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు.

# అత్తింటి ముందు యువతి నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**




వివాహ సమయంలో ఇచ్చిన కట్నాన్ని తిరిగి ఇవ్వాలని ఓ యువతి అత్తగారి ఇంటి ముందు బైఠాయించిన సంఘటన సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల గ్రామంలో చోటు చేసుకుంది.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల గ్రామానికి చెందిన గోస్కుల పరుశురాములు ఇంటి ముందు కీర్తన అనే యువతీ బయట ఇచ్చింది.తనకు న్యాయం చేయాలని వారి ఇంటి ముందు నిరసన వ్యక్తం చేసింది. బాధితురాలికి అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం అండగా నిలిచింది.నాలుగు సంవత్సరాల క్రితం మల్కాపేట కు చెందిన కీర్తనను చిన్న బోనాలకు చెందిన పరుశురాములు వివాహం చేసుకున్నాడు. వివాహమైన వారానికి తనకు భార్య వద్దని ఇంటి నుండి కొట్టి అదనపు కట్నం తేవాలని పుట్టింటికి పంపించాడు.అప్పటి నుండి ఇంటికాడనే ఉంటున్న కీర్తన తనకు రావలసిన కట్న కానుకలు తిరిగి ఇవ్వాలని పలుమార్లు పోలీసులను కోరినప్పటికీ వారి నుండి స్పందన లేకపోవడంతో సోమవారం రోజున బాధితురాలు పరశురాం ఇంటి ముందు బైఠాయిం చింది.పెద్ద మనుషుల సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం తన డబ్బులు ఇవ్వాలని లేకపోతే పోరాటం కొనసాగిస్తానని బాధితురాలు పేర్కొంది.కీర్తనకు న్యాయం జరిగేంత వరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అండగా ఉంటుందని జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల తెలిపారు.

# విఘ్నేశ్వరుని పూజిస్తే సంకటాలు తొలగిపోతాయి

**-ఘనంగా సంకష్టహర చతుర్థి వేడుకలు**

**సూర్య మంథని**



ఆషాడ మాసం శుక్లపక్షం సోమవారం రోజున సంకష్టహర చతుర్థి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయంలో భక్తులు విశేష సంఖ్యలో విఘ్నేశ్వరుని దర్శించుకున్నారు. ఉదయం ఐదు గంటల నుండి రాత్రి చంద్ర ఉదయం సమయం వరకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ పూజారి పల్లి రాము భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు. గణపతికి అత్యంత ప్రీతిపాత్రమైన తిథులలో ప్రధానమైనది చవితి తిథి మానవుల కష్టాల నుండి గట్టెక్కించేది సంకటహర చతుర్థి వ్రతం ఎంతో శ్రేష్టమైనది.గణపతికి అత్యంత ప్రీతిపాత్రమైన తిథులలో ప్రధానమైనది చవితి తిథి. పౌర్ణమి తరువాత వచ్చే చతుర్థి రోజున చేసే వ్రతంను సంకష్టహర చతుర్థి లేదా సంకటహర చతుర్థి వ్రతం అంటారు. ఇందులో వరద చతుర్థి ని వినాయక వ్రతం గా వినాయక చవితి రోజున ఆచరిస్తారు. సంకటములను తొలగించే సంకటహర చతుర్థి వ్రతంను మాత్రం ఆలంబనంగా భక్తులంతా ఆచరిస్తారు.

# పెద్దూరులో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు...చేన్నమనేని కమలాకర్ రావు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల అర్బన్ పరిది పెద్దూర్ పరిసర ప్రాంతాల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు సర్వసాధారణమై పోయాయి.వాహనదారులు మితిమీరిన వేగంతో వెలుతు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నా రు.ఇటీవల ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించ గా పలు సంఘటనల్లో చాలామంది గాయాల పాలయ్యారు.ఈ అంశంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేయగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నమనేని కమలాకర్ రావు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించారు.స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించాలం టూ కమలాకర్ రావు సంబంధిత శాఖ అధికారుల కు విన్నవించగా స్పందించిన అధికార యంత్రాంగం నేడు పెద్దూరులోని పలు ప్రాంతాల్లో రోడ్లపై స్పీడ్ బ్రేకర్లను వేయించారు.పెద్దూరు బస్టాండ్ సమీపంలోని పెట్రోల్ బంకు,కల్లు మండువ వద్ద జనసంచారం ఉండడంతో ఆయా ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లను వేయించారు.ఈ కార్యక్రమంలో కమలాకర్ రావు,మాజీ సర్పంచ్ రాకం రమేష్, కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ళ తిరుపతి,సల్లూరి మురళి,అధికారులు ఉన్నారు.

# జగిత్యాల నియోజకవర్గంలో పేదలకు ఇండ్లు ఇవ్వాలి

**సూర్య,రాయికల్**

జగిత్యాల నియోజకవర్గంలో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటివరకు నిర్మాణం చేయుటకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు ఆందోళనలో ఉన్నారనీ, రాయికల్ మండల బి.ఆర్.ఎస్. సమన్వయ కమిటీ సభ్యులు కంటే గంగారాం అన్నారు.పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లు గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లాగా ఆగిపోతాయని ప్రజలు భయపడుతున్నారనీ, జగిత్యాల జిల్లాలో నాయకుల మధ్య సఖ్యత లేకపోవడంతోనే వర్గాలుగా విడిపోయి అధికారిక కాంగ్రెస్ పార్టీ తరచుగా వీధికెక్కడంతో ప్రజలకు రావలసిన పథకాలు.

# మహిళలకు రెస్క్యూ శిక్షణ ఎంతగానో దోహదం చేస్తుంది

**- రెస్క్యూ స్టేషన్‌లో 2వ బ్యాచ్ మహిళలకు శిక్షణ ప్రారంభం**

**- రెస్క్యూ జీఎం శ్రీనివాస రెడ్డి, ఏజెంట్ చిలుక శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మహిళలకు రెస్క్యూ శిక్షణ ఎంతగానో దోహదం చేస్తుందని రెస్క్యూ జీఎం కాలరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఏజెంట్ చిలుక శ్రీనివాస్ లు అన్నారు. ఆర్జీ-2 ఏరియా రెస్క్యూ స్టేషన్‌లో సింగరేణి సంస్థలో పని చేస్తున్న మహిళ అండర్ మేనేజర్ ఉద్యోగులకు 2వ బ్యాచ్ ఇనిషియల్ రెస్క్యూ శిక్షణను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెస్క్యూ జీఎం కాలరెడ్డి శ్రీనివాస రెడ్డి, విశిష్ట అతిథులుగా జీడీకే- 11 ఇంక్లైన్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ ఇచ్చిన ప్రేరణతో మహిళా రెస్క్యూ శిక్షణలు ఇవ్వడం జరుగు




తుందని, మహిళా రెస్క్యూ మొదటి బ్యాచ్ వారిని చైర్మన్ హైదరాబాద్ కు పిలిపించి అభినందించి సర్టిఫికెట్స్ అందజేశారని, ఈ శిక్షణ ద్వారా మహిళా ఉద్యోగులు అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో స్పందించే నైపుణ్యం కలిగి ఉండేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. మహిళల వినియోగ సామర్థ్యం అభివృద్ధికి, ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని వారు అన్నారు. సంస్థలో మహిళా ఉద్యోగులు పెరుగుతున్న దృష్ట్యా, మహిళా ఉద్యోగుల నైపుణ్యాలను రెస్క్యూ విభాగంలో వినియోగించడం ఈ శిక్షణ ద్వారా ఎమర్జెన్సీ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోగలిగే నైపుణ్యం పొందుతారని అన్నారు. మహిళ ఉద్యోగులకు 17 రోజుల పాటు ఇనిషియల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణలో మైనింగ్ థియరీ, గ్యాసెస్, గ్యాస్ డిటెక్టర్స్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ రికవరీ, ఫైర్ ఫైటింగ్, ఫైర్ ఎక్స్టింగ్విషర్స్ స్పెషలైజ్డ్ ఎక్విప్మెంట్స్ తదితర విషయాల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఆర్జీ 1,2, శ్రీరాంపూర్, భూపాలపల్లి ఏరియాలలో పనిచేస్తున్న 9 మంది మేనేజ్మెంట్ ట్రైనీ (మైనింగ్) మహిళా అధికారులు శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ తిరుపతి, మూర్తి, ట్రైనర్స్ కిషన్ రావు, సాజిద్ అలీ, మురళి, శ్రావణ్, సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువత సేవా గుణాన్ని కలిగి ఉండాలి

**సూర్య, హుజురాబాద్**



రేపటి పౌరులైన నేటి యువత సేవా గుణాన్ని కలిగి ఉండాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు స్మై గ్రూప్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి, టై, బెల్టు, పరీక్ష పాడ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్మై గ్రూప్ సభ్యులను వారి సేవ గుణాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ రాజి రెడ్డి, గ్రామ పెద్దలు మాసాడి ముత్యం రావు, టీచర్లు మంతిని శ్రీనివాస్, ఎస్ఎంసి మాజీ చైర్మన్ గంట సంపత్, స్మై గ్రూపు నిర్వాహకులు చేలిక అఖిల్, చేలిక నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన అదనపు డిసిపి


**సూర్య, గంగాధర**



గంగాధర మండల పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ అదనపు డిసిపి భీమ్ రావ్ సోమవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. భవనం నిర్మించిన భూమి యొక్క వివరాలు, స్టేషన్ లో ఉన్న నేర వాహనాలు వాటి వివరాలు, ప్రమాదానికి గురైన వాహనాల వివరాలు, స్టేషన్ లో అమలు చేస్తున్న 5ఎస్ విధానం ,స్టేషన్ రికార్డ్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న క్వార్టర్స్ ఉపయోగం లో ఉన్నాయా లేదా అనే వివరాలు,పోలీస్ స్టేషన్ కి నీటి సరఫరా, కరెంటు సరఫరా, సీసీటీవీ ల పనితీరు, మొక్కల పెంపకం,స్టేషన్ కి కేటాయించిన ప్రాపర్టీ వివరాలు, పోలీసు వాహనాల పనితీరు,స్టేషన్ పరిసరాలు తనిఖీ చేశారు.. ఈ తనిఖీ లలో గంగాధర ఎస్సై వంశీ క్రిష్ణ, ఆర్ ఎస్సై తిరుపతి, ఏ ఎస్సై లు మల్లేశం, భగవాన్ రెడ్డి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిఎస్ఆర్ ఐటిఐలో ఉపాధి అవకాశాలు

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట జీఎస్ఆర్ ఐటిఐ లో ఈ విద్యా సంవత్సరం ఐటిఐ పూర్తి చేసినటువంటి విద్యార్థిని విద్యార్థులకు వరుణ్ మోటార్స్ ఆధ్వర్యంలో ప్లేస్మెంట్ డ్రైవ్ జరిగింది. ఈ సందర్భంగా ఐటిఐ ప్రిన్సిపాల్ ముస్కె వీర్రాజు మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరం కూడా హైదరాబాదులోని ప్రముఖ కంపెనీల ఆధ్వర్యంలో అదేవిధంగా వరుణ్ మోటార్స్ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎలక్ట్రీషియన్ ఫిట్టర్ డీజిల్ మెకానిక్ విభాగంలో వందలాది మంది విద్యార్థులు ప్రముఖ కంపెనీలలో మంచి వేతనంతో జాయిన్ అయ్యారని ఈ సువర్ణ అవకాశాన్ని జమ్మికుంట పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధికి దగ్గర దారి ఐటిఐ కావున పరిసర ప్రాంత విద్యార్థులు కచ్చితంగా తమ కళాశాలలో చేరి మంచి ఉన్నత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరుణ్ మోటర్ హెచ్ఆర్ క్రాంతి కుమార్, ఇన్చార్జ్ సంతోష్,ఇన్స్ట్రక్టర్ రవీందర్ రెడ్డి, రంజిత్, శైలజ, శ్రీ నివాస్ శివ ప్రసాద్, విద్యాసాగర్, మధుకర్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నవాబుపేట్ గ్రామములో అక్రమ ఇసుక రవాణాను అరికట్టండి

**- డిప్యూటీ తశీల్దార్‌కి వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు**

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామంలోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని. నవాబుపేట గ్రామ వాగులోని ఇసుక అక్రమంగా తరలించకుండ జాగ్రత్తలు తీసుకోవాలని నవాబుపేట గ్రామం కరీంనగర్ జిల్లాలో చివరి గ్రామం అవ్వడం చేత సిద్దిపేట జిల్లాతో సరిహద్దు పంచుకుంటూ ఉంది కావున అక్రమదారులు ఎవరు పట్టించుకోరు అనే ధీమాతో ఎంత సాహీగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు కాబట్టి అలాంటి వారిపైన ప్రత్యేక దృష్టి పెట్టి ఇసుకను తరలించకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఇసుక తరలింపు వలన భూగర్భ జలాలు అడుగంటి నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది వ్యవసాయ బావి, బోరు బావిలో కూడా నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి పర్యావరణ దృష్ట్యా సానుకూలంగా ఆలోచించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకోవాలని అంతే కాకుండా నవాబుపేట గ్రామ వాగుకి సరిహద్దులు నిర్ణయించాలని చిగురుమామిడి మండల డిప్యూటీ తహసీల్దార్ స్వరూప రాణినీ గ్రామ వాసులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు పచ్చిమట్లల అజయ్ కుమార్, టీ. ఆర్ ఏం.ఎస్.ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, బోయిని వంశీకృష్ణ, బోయిని హరీష్, మత్తి జలేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ మెయిల్ రాజకీయాలు మల్లన్నకు తగవు

**సూర్య, హుజురాబాద్**



తనకు నచ్చని వారిపై ఇష్టమొచ్చిన రీతిలో అనుచిత విమర్శలు చేస్తున్న ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న బ్లాక్ మెయిల్ రాజకీయాలు తగవని ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య అన్నారు. సోమవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ తన మీడియా సంస్థ క్యూ న్యూస్ లో కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావును, ఇతర నాయకులను ఇష్టమొచ్చిన రీతిలో తీన్మార్ మల్లన్న దూషణలు చేస్తున్నారని అన్నారు. ఏ నాయకుడిపై అయినా సద్విమర్శలు చేయవచ్చని, వ్యక్తిగతంగా దూషించడం, అవమానించడం మల్లన్న చేస్తూ ఇతరులను బాధ పెడుతున్నారని అన్నారు. ఎమ్మెల్సీ కవితపై కూడా మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, అందువల్లనే జాగృతి కార్యకర్తలు దాడికి దిగారని అన్నారు. బిసిల అభ్యున్నతి కోసం మల్లన్నతో పాటు ఇతరులు కూడా పోరాడుతుంటే వారిపై కోపం పెంచుకోరాదని అన్నారు. ఎమ్మెల్సీ కవితకు మల్లన్న భేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. బిసిల కోసం పోరాటం ఎవరైనా చేయవచ్చని అన్నారు. ఉన్నత స్థానంలో ఉన్న వారు మాట్లాడేటప్పుడు హుందాగా మాట్లాడాలని అన్నారు. బిసి వర్గాలను మల్లన్న మోసం చేస్తున్నాడని అన్నారు.

## కొత్తపల్లి మండలంలో ప్రభుత్వ కార్యాలయాల ఒకేచోట ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకుల వినతి

**సూర్య, కరీంనగర్**



కొత్తపల్లి మండలంలోని ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు మండలంలోని తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ కార్యాలయాలను ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం ఈ కార్యాలయాలు కరీంనగర్ పట్టణంలో వేర్వేరు ప్రాంతాల్లో ఉండటంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని మండల అధ్యక్షుడు కుంట తిరుపతి తెలిపారు.అలాగే, గంగాధరలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు కొత్తపల్లి మండల ప్రజలకు దూరంగా ఉండటంతో, కరీంనగర్ సబ్ రిజిస్ట్రార్ పరిధిలో కొత్తపల్లి మండల గ్రామాలను చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుంట తిరుపతి, నాయకులు జవ్వాజి రమేష్, కడార్ల రతన్ కుమార్,కోమటిరెడ్డి అంజన్ కుమార్, వేముల అనిల్ కుమార్,బోనాల నరేష్,పొర్తి అనిల్, కదారి శ్రీనివాస్, బైరెడ్డి వంశీ, ఇల్లెందుల ఆనంద్, మెరుగు మల్లేశం, ఆరె నరేష్, చిన్నబోయిన శ్రీనివాస్, సంపత్ చారి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం వచ్చునూరు గ్రామంలోని మద్దూరి మల్లవ్వ ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు వచ్చునూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు బిల్లా సంతోష్ కుమార్ ముందుకు వచ్చి 50 కిలోల బియ్యం వితరణ చేశారు.ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, అన్ని విధాలుగా అండగా ఉంటామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిమ్మాపూర్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పులేటి సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్లకొండ శంకరయ్య గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉప్పులేటి శ్రీనివాస్, ఉప్పు లేటి నాగరాజు,నాయకులు వడ్లకొండ రామస్వామి, బల్ల లింగయ్య, ఎండి అజీముద్దీన్, ఇప్పుల లేటి శ్రీను, ఉప్పులేటి చిరంజీవి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నపై మహిళల ఫిర్యాదు

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో తీన్మార్ మల్లన్నపై బీసీ కుల సంఘాలు, తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో మహిళలు ఫిర్యాదు చేశారు.ఎమ్మెల్సీ కవితపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బీసీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కర్రె పావని రవి, "ఒక మహిళా ప్రజాప్రతినిధిపై ఈ విధమైన వ్యాఖ్యలు ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా, బీసీ వర్గాల మద్దతుదారుల మనోభావాలను హర్ట్ చేశాయి" అని అన్నారు.కవిత బీసీల హక్కుల కోసం కృషి చేస్తున్న సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు బాధాకరమని, మల్లన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేతలు గంటల రేణుక, గుబురే సుజాత, పాదం అజాంతా, గుంజపడుగు హరిప్రసాద్, గొట్టం మహేష్, పూసాల రణధీర్, మడిపెల్లి వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల మీదుగా నాలుగు వరసల రహదారి నిర్మాణం బైపాస్ దారి గుండా వేయాలి

## - ఏకగ్రీవంగా తీర్మానించిన సుందరగిరి గ్రామస్తులు.

## - ముఖ్య అతిథి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి.



సూర్య, చిగురుమామిడి.

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో సోమవారం రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు వంద ఫీట్లు నాలుగు వరుసల రహదారి నిర్మాణం కొరకు సుందరగిరి గ్రామంలో ప్రధాన రహదారి గుండా కాకుండా ప్రత్యామ్నాయంగా వేయాలని సుందరగిరి గ్రామంలో నాలుగు వరుసల రహదారి నిర్మాణం వల్ల తమ ఇండ్లు పూర్తిస్థాయిలో కోల్పోతున్నామని, వందలాది ఇండ్లు కోల్పోతున్నాం అన్న బాధితులు ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.లక్షలాది రూపాయలు వెచ్చించి, ఇళ్ల స్థలాలు కొనుక్కొని ఇల్లు నిర్మాణం చేపట్టామని నేడు ఈ నాలుగు వరుసల రహదారిని నిర్మాణం వల్ల సర్వస్వం కోల్పోవుచున్నామని ప్రభుత్వం ఇట్టి రహదారి నిర్మాణం కొరకు పునరాలోచన చేయాలని కావున ఇంత పెద్ద ఎత్తున నష్టపోతున్నందున రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు, స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి ఇట్టి నాలుగు వరుసల రహదారి నిర్మాణం ప్రత్యామ్నాయ మార్గం ద్వారా ఏర్పాటు చేయాలని సుందరగిరి గ్రామంలోని ఇల్లు కోల్పోతున్న బాధితులు అందరూ ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. సుందరగిరి గ్రామం మీదుగా రోడ్డు వర్ధన్ టు విజయవాడ హుస్నాబాద్ కరీంనగర్ రహదారిపై ధర్నా నిర్వహించి తమ నిరసన తెలిపామన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒరుగంటి భారతీ దేవి, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ మరియు మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

## - నిరుపేదలకు కంటి వెలుగునిస్తున్న శ్రీ వైద్య ఫౌండేషన్

సూర్య, మంథని రూరల్

మంథని మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలో దికొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారంతో గ్రామస్తులకు షుగర్,బీపీ రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేశారు. కరీంనగర్ సన్ రైజ్ ఆసుపత్రి వైద్య సిబ్బంది గ్రామస్తులకు ఉచితంగా గుండె పరీక్షలు,మంథని లోని పటేల్ ఐ కేర్ ఆస్పత్రి వారు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని తెలిపారు.నిరుపేద ప్రజల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న,శ్రీ వైద్య ఫౌండేషన్, సన్ రైజ్ ఆసుపత్రి యాజ మాన్యానికి దికొండ లక్ష్మణ్,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్,దికొండ లక్ష్మణ్,సన్ రైజ్ ఆసుపత్రి,మార్కెటింగ్ మేనేజర్ రాజేందర్ మార్కెటింగ్,ఎక్జ్యూటివ్ తిరుపతి, డాక్టర్ వెంకటేష్,ఆసుపత్రి మార్కెటింగ్ కో ఆర్డినేటర్స్ సతీష్,ఫార్మసిస్ట్ నర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

సూర్య, ధర్మారం

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్ కు చెందిన పస్తం చంద్రయ్య అను వ్యక్తి ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయినాడు.ధర్మారంలోని తన చెల్లెలు ఇంటి కి వచ్చినాడు.తేది ఆదివారం రోజున రాత్రి ప్రాంతంలో చంద్రయ్య ఇంటి ముందు గల మర్రి చెట్టు దగ్గర కరెంటు పోల్ కి గల వైర్ ఒకటి చెట్టు కు తాకి ఉండగా దాన్ని పక్కకు జరుపుదాము అని పట్టుకోగా షాక్ తగిలి చనిపోయాడు. అతని కొడుకు అయినా పస్తం నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# సెంటినరీ కాలనీ లో నాలుగు బస్ షెల్టర్ల నిర్మాణానికి రూ.6.64 లక్షలు

సూర్య, సెంటినరీ కాలనీ

ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ లో నాలుగు బస్ షెల్టర్ల నిర్మాణానికి రూ. 6.64 లక్షల నిధులు కేటాయించింది. ఈ మేరకు టెండర్లు పూర్తి అయ్యాయి. ఈ టెండర్లను కాంట్రాక్టర్ కాటం సత్యం దక్కించుకున్నారు. ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు ఆధ్వర్యంలో టెండర్లు పూర్తి అయ్యాయి. సెంటినరీ కాలనీ లోని మార్కెట్ చౌరస్తాలో గోదావరిఖని కి వెళ్లే రహదారి లో అంబేద్కర్ విగ్రహానికి ఇరువైపుల రెండు బస్ షెల్టర్లు, తెలంగాణ చౌరస్తా లో మంథని వెళ్లే రహదారి లో ఒకటి, పెద్దపల్లి వెళ్లే రహదారి లో ఒకటి నిర్మించనున్నట్లు సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ తెలిపారు. నెల రోజుల లోపు వీటి నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. బస్ షెల్టర్ల నిర్మాణంకు సహకరించిన సింగరేణి యాజమాన్యంకు ఏఐటియుసి డివిజన్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి, ఐఎన్టియుసి ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి లు తెలిపారు.

# చొప్పదండి ప్యాక్స్ కు బెస్ట్ సొసైటీ అవార్డు

సూర్య, చొప్పదండి

చొప్పదండి సహకార సంఘాన్ని బెస్ట్ పెర్ఫార్మింగ్ పాక్స్ అవార్డు నాబార్డ్ ప్రకటించింది.ఈ అవార్డ్ ను హైదరాబాద్ లో జరిగే నాబార్డ్ 44 వ వార్షికోత్సవం అవార్డు ల కార్యక్రమంలో వ్యవసాయ,సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా సొసైటీ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, కార్యదర్శి కళ్యాం తిరుపతి రెడ్డి నేడు అందుకోనున్నారు. చొప్పదండి సొసైటీకి ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈవో సత్యనారాయణ రావు తెలిపారు. జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు సంఘ పాలకవర్గాన్ని సిబ్బందిని అభినందించారు. పాలకవర్గం సభ్యుల సహకారంతో రైతులకు అన్ని రకాల సేవలు అందించడం,రుణాల రికవరీ,సిబ్బంది చిత్తశుద్ధి తో ఈ స్థాయిలో నిలవడానికి ఎంతో కృషిచేస్తున్నారని మెచ్చుకున్నారు. సిబ్బందిని అభినందించారు.

# మద్యపాన వ్యసనాన్ని విడనాడాలి

## - డాక్టర్ బి. ప్రవీణ్ కుమార్

సూర్య, సిరిసిల్ల టౌన్ 02

మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పవర్ లూమ్ కార్మికులకు మద్యపాన వ్యసనల విముక్తికై ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నంచందర్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని గణేష్ నగర్ లో కౌన్సిలింగ్ ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య శాఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ బి.ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ కార్మికులు మద్యపాన వ్యసనాన్ని విడనాడాలని,మద్యపాన%శ% మూలంగా శారీరక,మానసిక,కుటుంబ పరమైన అనర్థాలపై కార్మికులకు వివరించారు.ముఖ్యంగా మద్యపానం వల్ల లివర్ సమస్యలు,గుండె సంబంధిత వ్యాధులు,మెదడుపై ప్రభావం వల్ల మెమరీ లాస్,డిప్రెషన్,ఆందోళన,నిద్ర లేమి సమస్యలు,జీర్ణ సంబంధిత సమస్యలు ఏర్పడి ఎసోఫాగస్,ఫాంక్రియాస్ సమస్యలతో క్యాన్సర్లకు దారి తీస్తాయని తెలిపారు.మానసిక,భావజాల సమస్యల వల్ల నిరాశ,డిప్రెషన్,ఆత్మహత్యకు దారితీస్తుందని అన్నారు.సైకాలజిస్ట్ కె. పున్నంచందర్ మాట్లాడుతూ కుటుంబ,సామాజిక అనర్థాల వల్ల కుటుంబ కలహాలు,విడాకులు, పిల్లలపై ప్రతికూల ప్రభావం,పనితీరు తగ్గిపోవడం జరుగుతుందని తెలిపారు.మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్,ప్రభుత్వ సాధారణ వైద్యశాల యందు మద్యపాన వ్యసనం నుండి విముక్తి కోసం అధునాతన వైద్య చికిత్సలు,కౌన్సిలింగ్ లు ఇస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరమగ్గాల పారిశ్రామికుడు మంచే మల్లయ్య, మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ సిబ్బంది రాపెల్లి లత,బూర శ్రీమతి,కొండ ఉమ కార్మికులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు సత్తా చాటాలి

## - బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్




సూర్య, కొత్తపల్లి

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు పెద్ద ఎత్తున సత్తా చాటి ఎన్నికలలో గెలవాలని బిసి రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లను అమలుపరచడం సంతోషకరమైన విషయమని రాష్ట్ర ప్రభుత్వానికి రిజర్వేషన్ల అమలు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా, మండల నాయకులు శ్రీకాంత్, గణేష్, వంశీ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

సూర్య, హుజురాబాద్.

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 54 మంది విద్యార్థులకు సోమవారం గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ భూపతి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, ట్రస్ట్ చైర్మన్ గంగిశెట్టి జగదీశ్వర్,శోభారాణి, ఎస్ మేఘన, మంజుల,సిఆర్పి అమరేందర్, వేల్పుల ప్రభాకర్,,మార్తా రవీందర్, బొంగోని రాజమౌళి,దానం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్.

సూర్య, జగిత్యాల

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, పిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డా. మల్లు రవి పుట్టిన రోజు సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన నివాసంలో కలిసిన ఎమ్మెల్యే పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వెంట నాయకులు అదువల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# నూతన సిఐ ని సన్మానించిన మాజీ జెడ్పిటిసి

సూర్య, నాగిరెడ్డిపేట్



ఎల్లారెడ్డి సిఐ గా రాజిరెడ్డి నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి, సిఐ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ..ఎంతో అనుభవం కలిగిన వ్యక్తి ఎల్లారెడ్డి సిఐ గా బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మాజీ జెడ్పిటిసి వెంట మాల్ తుమ్మెద సొసైటీ డైరెక్టర్ వంశీకృష్ణ గౌడ్, పాల్గొన్నారు.

# బావపై బామ్మర్ది కత్తితో దాడి

సూర్య, మాక్లూర్

బావపై బామ్మర్ది కత్తితో దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని మదన్ పల్లి గ్రామానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తి తన బావ అయిన మల్లయ్యపై కత్తితో దాడి చేయగా చేతుకు బలమైన గాయాలు కాగా బాధితుడు మల్లయ్యా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.